ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HV 137

★★★★ Telephones : 74212, 74343

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక ఏజెంటుద్వారా	రు.పై.	పోస్టుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా	రు.పై	పోస్టుద్వారా రు.పై
1 నెలకు	9-40	10-00			
3 నెలలకు	28-20	30-00	3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	56-40	60-00	6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	112-80	120-00	12 నెలలకు	39-00	41-60

ఆంధ్రజ్యోతి

123600

నంపుటి 18 సంచిక 39 | విజయవాడ, ఆగస్టు 8, 1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

ampro గ్లూకోస్

తింటే వాడు శక్తిని పెంచే
అంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే వాడు వోరూరించే
అంప్రో గ్లూకోస్ బిస్కట్
విడమిస్లన్నింటికి మారుపేరే
అంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad

వరదదెబ్బతిన్న ఢిల్లీ, హరియానా ప్రాంతాలలో ప్రధాని పర్యటన

రాజధానిలో పెక్కు రెసిడెన్షియల్ కాలనీలలోకి వరదనీరు ప్రవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 7—ఢిల్లీ, హరియానాలలో వరదకు గురియైన ప్రాంతాలను ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి ఉదయం విమానం నుంచి తిలకించారు.

ఆయనతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ డి.ఆర్. భోలీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ కిదార్‌నాథ్ సహానీ ప్రభృతులుకూడా వరద ప్రాంతాలను సందర్శించారు.

నజాఫ్‌ఘర్ డ్రెయిన్ నీరు నైఋతి ఢిల్లీలోని రెసిడెన్షియల్ కాలనీలలోకి గత రాత్రి ప్రవేశించడంతో ఢిల్లీలో వరద పరిస్థితి మరింత విషమించింది.

ఢిల్లీ, హరియానా సరిహద్దులోని ధన్సా బండ్ నుంచి వస్తున్న నీటివల్ల పశ్చిమ ఢిల్లీ గుండా ప్రవహిస్తున్న మురుగు కాల్వకు పెక్కుగండ్లు పడినాయి.

యమునా నది నీటిమట్టం

యమునా నది నీటిమట్టం కడచిన రాత్రి 672 అడుగులు వుంది. ఈ నీటిమట్టం మరింత పెరుగుతూ మరిన్ని గ్రామాలను, ఉత్తరఢిల్లీలోని రెసిడెన్షియల్ కాలనీలను జలమయం చేస్తున్నాయి.

యమునా నది నీటిమట్టం నేటి ఉదయం 6.30 గంటలకు ప్రమాద సూచికి 1.02 మీటర్లు ఎక్కువగా వున్నట్టు అధికారరీత్యా తెలియజేశారు.

నదిలో నీటిమట్టం కడచిన రాత్రి 8-30 గంటలకు 205.70 మీటర్లు వుండగా, నేటి ఉదయం 6-30 గంటలకు 205.85 మీటర్లు వుంది. అంటే నీటిమట్టం గంటకు 0.05 మీటర్ల చొప్పున పెరుగుతున్నది.

సైన్యంచే గ్రామీణుల తరలింపు

వరదలకు గురియైన గ్రామీణులను తరలించడానికి తోడ్పడే నిమిత్తం నిన్న ధన్సా—నజాఫ్‌ఘర్ వరద ప్రాంతాలకు 12 వందలమంది సైనికులను పంపారు.

పౌర సహాయ కార్యక్రమాలకు తోడ్పడ్డానికి సైన్యం ఎనిమిదో వరదలను ఇచ్చింది. వీటిలో కొన్నింటికి బోట్ బోర్డు మోటార్స్ కూడా వున్నాయి. వరదబాధితులు పునరావాసానికి నూరు గుడారాలు కూడా వేశారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ పర్యటన

సాహిబినది వరదలవల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఢిల్లీ, హరియానా వరదప్రాంతాలలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ పర్యటించారు.

భారత వైమానిక దళానికి చెందిన విమానంలో రక్షణమంత్రి గుర్గాన్, కల్లిపూర్ సహిబీ, దూజర్, నజాఫ్‌ఘర్ ఝల్, రాజస్థాన్ పరిసర ప్రాంతాలలో గంటసేపు పర్యటించారు.

రక్షణ మంత్రితోపాటు వైమానికదళ నిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్. మాల్గిడ్‌కర్ కూడా వున్నారు.

రాజస్థాన్‌లో 38 మంది మృతి

వరదలు, భారీవర్షాల వల్ల రాజస్థాన్‌లో ఇంతవరకు 38 మంది చనిపోయారు. జైపూర్ జిల్లాలో 14 మంది, అల్వార్‌లో 11 మంది, భరత్‌పూర్, ఝున్‌ఝున్‌లలో నల్గురు చొప్పున, సికార్‌లో ఇద్దరు మరణించారు.

భరత్‌పూర్ నిటిలో వరద పరిస్థితి అదుపులోవుంది. ఆ ప్రాంతంలో సహాయ కార్యక్రమాలకు సహాయం చేయడానికి ఎనిమిది సైనిక పడవలను పంపారు.

ఖలీల్‌పూర్ రైల్వేస్టేషన్‌ను, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలను ముంచెత్తిన సాహిబీ నది వరదల నుంచి భారత విమాన దళానికి చెంది ఒక హెలికాప్టర్ రైల్వే గ్యాంగ్‌మెన్‌ను రక్షించినప్పటి ఫొటో

అమెరికన్ జాతీయునికి గుండె మార్పిడి ఆపరేషన్

కేప్‌టౌన్, ఆగస్టు 7 — 36 సంవత్సరాల అమెరికన్ జాతీయునికి మొన్న రాత్రి ఇక్కడ గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. ఆయన కులాసాగా వున్నట్టు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

ప్రపంచ విఖ్యాత శస్త్రవైద్యుడు క్రిస్టియన్ బెర్నార్డ్ నిర్వహించిన గుండె మార్పిడి ఆపరేషన్లలో ఇది 27వది.

ఈ ఆపరేషన్ చేయడానికి ఏడు గంటలు పట్టింది.

ఆత్యయిక స్థితిలో అరెస్టుకు ఖాళీ వారంట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 7— పెద్ద సంఖ్యలో ప్రజల్ని అరెస్టు చేయడానికి ఆత్యయిక పరిస్థితి కాలంలో "ఖాళీ" (బ్లాంక్) వారంట్లను వుపయోగించిన విషయంపై సోమవారంనాడు సభలో ఒక ప్రకటన చేయడానికి హోం శాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్ నిన్న లోక్‌సభలో అంగీకరించారు.

జనతా పక్ష సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తా ఆ సమస్యను లేవనెత్తి, అది చాలాతీవ్రమైన సమస్యయని, ఆ విషయంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు.

ఆంతరంగిక భద్రతా చట్టంకింద ఒక వ్యక్తిని అరెస్టు చేయడానికి, డిటెయిన్ చేసే అధికారికి అట్టి చర్య సమంజసమేనని వ్యక్తిగతంగా నమ్మకం కుదరడం అత్యవసరం. ఖాళీ వారంట్లు జారీచేసేటప్పుడు అటువంటి వ్యక్తిగత నమ్మకం వుండజాలదు. రాజధానిలో ఆత్యయిక పరిస్థితి కాలంలో వందలాది మందిని ఆ వారంట్ల క్రింద అరెస్టు చేసినట్టు ఆయన ఆరోపించారు.

సోమవారంనాడు సభ నిరవధికంగా వాయిదా పడేముందు ఆ సమస్యపై చర్చ జరగాలని ఆయన చెప్పారు.

దురాశకుపోయి మోసపడిన వర్తకుడు

మద్రాసు, ఆగస్టు 7— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక వ్యాపారిని అయిదు లక్షల రూపాయల మేరకు ఒక వంచకుల ముఠా గతవారంలో ఇక్కడ మోసగించింది.

మద్రాసుకు అయిదు లక్షల రూపాయలతో కనుక వచ్చి అవిరామకు ఇచ్చినట్టయితే అంతకు మూడింతలు కరెన్సీని తాము ఇస్తామని ఆ వంచకుల ముఠా నీకింద్రాబాద్‌కు చెందిన ఆ వ్యాపారికి ఆశ చూపెట్టినట్టు పోలీస్ కమిషనర్ శ్రీ పి. పరమగురు వెల్లడించారు. దానితో ఆ వ్యాపారి అయిదులక్షల రూపాయలతో నగరానికి వచ్చి, తన ఏజంట్లను ఇరువురిని ఒక హోటల్‌లో వున్న వంచకుల ముఠా వద్దకు పంపినట్టు శ్రీ పరమగురు చెప్పారు.

15 లక్షల రూపాయల కరెన్సీ నోట్లువున్నట్టుగావున్న ఒక పెట్టెను ఆ వ్యాపారి ఏజంట్లకు వంచకుల ముఠా చూపించింది.

తాను ఇవ్వ చేసిన హోటల్‌లో ఆ పెట్టెను తెరిచి చూడగా దానిలో కరెన్సీకి బదులుగా పుస్తకాలుండడం చూసి వ్యాపారి హతాశుడైనట్టు పోలీస్ కమిషనర్ తెలిపారు.

వంచకుల ముఠాలో ఒకరిని అరెస్టు చేసినట్టు, పరిశోధన కొనసాగుతున్నట్టు శ్రీ పరమగురు తెలియజేశారు.

విజయవాడలో ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7—విజయవాడలో ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా వున్నది. సిద్ధార్థ కాలేజిని నిర్వహిస్తున్న అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంస్థ ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి కోసం దరఖాస్తు పెట్టుకున్నది.

ఈ సంస్థ ప్రతిపాదన పట్ల ప్రభుత్వం సుముఖంగా వున్నదని సాంకేతిక విద్యా మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి చెప్పారు. ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేసే ఈ కాలేజిని ప్రారంభించడానికి గైకొనవలసిన చర్యలను నిర్ణయించేందుకు, వారి వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆయా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులకు ప్రతిపాదనను నివేదించడం జరిగింది.

ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుకు అవసరం కాగల మొత్తం కోటి రూపాయలను ఈ సంస్థ సేకరించింది. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాల విద్యార్థులకు వీలుగా, చిరకాలంగా ఇటువంటి కాలేజీ ఏర్పాటుకావాలన్న కోర్కెకు అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు అకాడమీ కృషి ప్రారంభించింది.

కోస్తా ఆంధ్ర, ముఖ్యంగా పై మూడు జిల్లాలకు చెందిన విద్యార్థులు వేలకువేలు రూపాయలు విరాళాలుగా చెల్లించి ఎంతో కాలంగా కర్ణాటకలోని ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యాభ్యాసం సాగిస్తున్నారు. రాష్ట్రంలో కళాశాలలో ఈ సంవత్సరం విరాళాల మొత్తం. ఇంకా ఎక్కువ చేసినట్టు తెలుస్తున్నది.

సాంకేతిక విద్యాబోధన ప్రధాన లక్ష్యంగా అకాడమీని ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ సంస్థ ఒక డిగ్రీ కాలేజీని నడుపుతున్నది. ఈ ఏటినుంచి పబ్లిక్ స్కూలును కూడా ప్రారంభించింది.

ప్రభుత్వం అనుమతి లభిస్తే ఈ సంవత్సరంనుంచే ఇంజనీరింగ్ కాలేజిని కూడా ప్రారంభించాలని అకాడమీ సంకల్పించింది. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్య నభ్యసించగోరే విద్యార్థుల సంఖ్యను బట్టి చూస్తే విజయవాడలో ప్రారంభించే కాలేజి విజయవంతం కాగలదని ఆశించవచ్చు.

విశాఖలో సబర్బన్ రైళ్లు ప్రవేశపెట్టే ప్రతిపాదన

—పరిశీలనలో వున్నట్టు అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 7—పరిశ్రమలు విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా విశాఖపట్నంలో "సబర్బన్ రైల్వే పద్ధతి"ని ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదన పరిశీలనలో వున్నది. ట్రాఫిక్ రద్దీ సమస్యను పరిష్కరించడానికై సబర్బన్ రైళ్లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు. ఈ విషయమై పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు పోర్టుట్రస్ట్, హిందూస్తాన్ షిప్‌యార్డ్, రైల్వేలు, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

రేవు ప్రాంతంలో సరకుల రవాణాకు ఆటంకం కలగకుండా ప్రస్తుతంవున్న రైల్వే వనరులను వినియోగించుకోవడం ద్వారా సబర్బన్ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాన్ని పరిశీలించడానికై సమగ్రమయిన రోడ్డు—రైలు ట్రాఫిక్ సర్వేను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

ఈ విషయాలను పట్టణ ప్రణాళిక శాఖ చెయిర్మన్ శ్రీ టి. వేదాంతంనిన్న ఇక్కడి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

కోడికోడ్ సమీపంలోని నలాలంలో ఒకక్లైవుడ్ ప్యాక్టరీలో ఆరవ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 2.5 లక్షల రూపాయల విలువగల ప్లయివుడ్ దగ్ధమై పోయింది.

లోకంతీరు

"వారు ఇప్పుడు నా తొమ్మిదవ నవల రాస్తున్నారు!"

"హరిజనులపై దాడి ఆగకపోతే అమెరికన్ నీగ్రోల తరహాలో పోరాటాల ఉద్యమం"

—లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 7— హరిజనులపై జరుగుతున్న దాడులను అంతమొందించడానికై పార్లమెంటుచర్యగైకొననిపక్షంలో అమెరికన్ నీగ్రోల పలెవారుపోరాటాల ఉద్యమాన్ని ప్రారంభించగలరని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం.ఎస్. గోవిందన్ నాయర్ నిన్న లోక్‌సభలో హెచ్చరిక చేశారు.

హరిజనులు, గిరిజనుల ఉద్యోగావకాశాలు, షెడ్యూలు కులాలు, తెగల కమిషనర్ వార్షిక నివేదికలపై చర్చలో పాల్గొంటూ, సాంఘిక, ఆర్థిక అభ్యున్నతికి రాజ్యాంగబద్ధమైన సదుపాయాలను నిరాకరించడమేగాక, హరిజనులపై "దాడి" ప్రారంభమైనవని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు.

హరిజనులకు ఉద్యోగాల నిరాకరణ, వారి భూములను గుంజుకోవడం, వారిపై హింసాకాండ గురించిన వార్తలు అనుదినం పత్రికలలో వస్తున్నాయని ఆయన అన్నారు.

హరిజనులలో ఏర్పడిన భయాందోళనలను తొలగించి ప్రశాంతినెలకొల్పేందుకై వారిపై దాడులు జరిగిన ప్రదేశాలను అఖిలపక్ష పార్లమెంటరీ కమిటీ సందర్శించాలని ఆయనసూచించారు. హరిజనులపైయుద్ధాన్ని ఆపడంలో విఫలమైతే వారు పోరాటాల ఉద్యమం జరపగలరని ఆయన హెచ్చరిక చేశారు.

"అమెరికాలో, దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష గురించి మనం నిరసన వ్యక్తం చేస్తాం. మన గ్రామాలలో జరుగుతున్న దానికి మనం సిగ్గుపడ నవసరంలేదా?" అని ఆయన అన్నారు.

రాజకీయాలలో తిరిగి ఇందిర ప్రవేశం కాంగ్రెసుకు హానికరం

— శ్రీ చంద్ర రాజేశ్వరరావు వ్యాఖ్య

భోపాల్, ఆగస్టు 7— శ్రీమతి గాంధీపైన ఆమె పుత్రునిపైన వారి చుట్టూ చేరిన ముఠాపైన దుశ్చర్యలు గురించి వున్న కళంకాలు తొలగనిదే ఆమె క్రియాశీల రాజకీయాలలో తిరిగి ప్రవేశించడం ఆమెకే కాక, కాంగ్రెస్ పార్టీకి కూడా హానికరమని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నిన్న ఇక్కడ అన్నారు.

పరిపాలనా వ్యవహారాలలో సంజయ్ గాంధీ జోక్యం చేసుకోలేచిన బ్రిటిష్ టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పడం ద్వారా తన దోషాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆమె చేసిన యత్నం ఎవరికి నమ్మకం కలిగించజాలదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

దేశ సమస్యల పరిష్కారానికై సాతన శక్తి ఆవిర్భావం గురించి కాంగ్రెస్, జనతా పార్టీలలో తమ భావనాసరళితో ఏకీభవించే వారితో కమ్యూనిస్టుపార్టీ చర్చించగలదని ఆయన అన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, దురుపర దారిద్ర్యంవంటి మౌలిక సమస్యలను పరిష్కరించడంలో పెట్టుబడిదారీ అభివృద్ధి పంథానే అనుసరించినందున కాంగ్రెస్, జనతాపార్టీలు రెండూ విఫలమైనాయని ఆయన అన్నారు.

స్వదేశీయ నెహ్రూను, దేశాన్ని పారిశ్రామికరిగా అభివృద్ధిచేసి ఆధునికం చేయడానికి ఆయన చేసిన కృషిని తులనచేస్తున్నందుకై కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్‌ను ఆయన విమర్శించారు.

ఆత్యయిక పరిస్థితి ద్వితీయార్థంలో అమలుజరిపిన ప్రజా వ్యతిరేక విధానాలకు శ్రీమతి గాంధీ, సంజయ్‌గాంధీ బాధ్యులని ఆయన అన్నారు. స్వర్గీయ నెహ్రూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు ఏర్పరచారని. దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేశారని ఆయన అన్నారు.

జనతాపార్టీ దేశానికి రాజకీయ, ఆర్థిక సుస్థిరత చేకూర్చలేకపోయిందని. ఆ పార్టీలో వదమధ్యలైతే కుమ్ములాట కొనసాగుతున్నదనీ ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి స్వభావాన్ని వక్రంచేసిన జీవితానుభవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7—స్వీయాధిక్యతాతత్వం నాటుకొని వికాసం చెందడానికి మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మనసు కన్నా మంచిక్షేత్రం వుండి వుండదు.

ఆమె శైశవ జీవితంలో సంభవించిన పెక్కు సంఘటనల ప్రభావం ఆమె మదిపై గాఢంగా హత్తుకొని, ఆమె వ్యక్తిత్వాన్ని వక్రం చేశాయని మాజీ ప్రధానిపై వెలువడుతున్న గ్రంథ పరంపరలో కట్టికడపటిదానిలో పేర్కొనడం జరిగింది.

పూర్వం సర్దార్‌పటేల్ జీవితచరిత్ర రచించిన ఆర్. కె. మూర్తి "ది కర్స్ ఆఫ్ ది ఇండిపెండెన్స్" శీర్షికతో రచించిన గ్రంథంలో పై విషయాలున్నాయి. పసిపాపగా వున్న రోజులనుంచి రాజకీయాలలో ప్రవేశం, ప్రధాన మంత్రిత్వం, చివరకు ఆమె పదవీచ్యుతిలోసహా వివిధ ఘట్టాలను ఆయన విపులంగా వర్ణించారు.

బాల్యంలోనే దేశభక్తి సారాంశాన్నే కాక, స్వాతంత్ర్య పోరాటపు దినాలలో పరిస్థితుల కర్కశత్వాన్ని ఆమె ఆకళింపు చేసుకున్నారు.

ఒకనాడు పసి ఇందిర తాతగారి ఒళ్ళో కూర్చుని వున్నది. రాజద్రోహ నేరంపై ఆయనను అరెస్టు చేసి తీసుకుపోవడానికి పోలీసులు వచ్చారు. ఆయన ఒడిలో పాపను నడ్డు గాలిలోగా ఎత్తుకుపోయింది. పోలీసులు తాతగారిని తీసుకుపోయారు. ఈ సంఘటన ఆమె మదిపై చెరగని ముద్ర వేసింది. ఆమెకు నన్నిహితులైనవారంతా జైళ్ళకు పోయివస్తుండడం సర్వసాధారణమైన విషయం. ఈ సంఘటనలు ఆమె స్వభావాన్ని వక్రీకరించాయి. జీవితంపట్ల ఆమె దృక్పథం మారింది. ఆమెలో దృఢత్వం, ధిక్కారభావం, మొండితనం, సంకల్ప బలం పెరిగాయి.

కేరళలో తొలి కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలదోయడానికి ఆమె రూపొందించిన ప్రదర్శనలు, సత్యాగ్రహాలు తదితర ఆందోళన రూపాలు క్రమేణ తీవ్రరూపం దాల్చి చివరకు ఆమెకే వ్యతిరేకంగా పరిణమించాయి. ఆమె వ్యతిరేకులు తొలుత గుజరాత్‌లో తదుపరి బీహార్‌లో చివరకు దేశమంతటా ఆమెకు వ్యతిరేకంగా ఆ ఆందోళన పద్ధతులనే ప్రయోగించారు.

ప్రజల పట్టుతుకల నాయకులు జారినే కాలరాయగలరన్న కట్టుకథ ఆమె పతనంతో గాలికెగిరిపోయింది.

శుక్లా సోదరుల రాజకీయాలపై దర్యాప్తుకు విజ్ఞప్తి

రాయపూర్, ఆగస్టు 7— శుక్లా సోదరుల రాజకీయ నడవడికపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని, వారికి రక్షణ స్థాంపుగా తయారైన రాయపూర్ జిల్లా కాంగ్రెసు కమిటి వ్యవహారాలపై కూడా దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నారన్న ఆరోపణపై [illegible] నుంచి తనను అరెస్టుచేయడం [illegible] చాలని పి. సి. సి. కి. సిఫారసుచేస్తూ రాయపూర్ డి.సి.సి. చేసిన తీర్మానంపై పత్రికలవారికి వివరిస్తూ శ్రీ అమరచంద్ బైద్ పై విధంగా చెప్పారు.

తనపై చేసిన ఆరోపణలు దురుద్దేశపూరితమైనవి. ఆధార రహితమైనవని పేర్కొంటూ శుక్లా సోదరులను తాను వ్యతిరేకించడంవల్ల వారు తన్ను [illegible] నిపారసు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

శ్రీ చరణ్ సింగ్ వ్యతిరేక ప్రదర్శనలలో స్వప్రయోజన వర్గాల పాత్ర: శ్రీ రాజ్‌నారాయణ్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7— కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్‌సురాజీనామా చేయించాలనే ఉద్దేశంతో మాత్రమే ప్రధాని నివాసం ముందు మీరట్, బులంద్‌షార్, ఆగ్రా, ఇంకా కొన్ని ప్రాంతాలకు చెందిన స్వప్రయోజనపరులు ప్రదర్శనలు జరుపుతున్నారని ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న లోక్‌సభలో ఆరోపించారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమిషనర్ నివేదికపై జరిగిన చర్చలో శ్రీ రాజ్‌నారాయణ్ జోక్యం చేసుకుంటూ, శ్రీ చరణ్ సింగ్ కేంద్ర హోంమంత్రిగా వచ్చిన తరువాత హరిజనులపై అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ స్వప్రయోజనాపరులు కావాలని దుష్ప్రచారంచేస్తున్నారనిపేర్కొన్నారు. లోక్‌సభలో ఈ విషయమై చర్చ ఇంకా పూర్తికాలేదు.

ఆత్యయిక స్థితి కాలంలో నిర్బంధ కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలకై ఈ ప్రజలనే లీసికెళ్ళిన విషయం ఈ స్వప్రయోజనా పరులకు తెలిసికూడా శ్రీ చరణ్ సింగ్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరచాలని, ప్రభుత్వ సర్వీసులలో వారి ఉపాధి స్థితిని అభివృద్ధిపరచాలని పెక్కుమంది సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ సర్వీసులలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఉద్యోగాల రిజర్వేషన్ల విషయమై జనతా పార్టీ సభ్యుడు శ్రీ యువరాజ్, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషనర్‌కు నివేదికను పరిశీలించవలసిందిగా కోరుతూ అధికార పార్టీకి చెందిన మరొక సభ్యుడు డాక్టర్ రామ్‌జీసింగ్ నిన్న రెండు అనధికార తీర్మానాలను సభలో ప్రవేశపెట్టారు.

కేరళ రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయాలముందు ఆరవ తేదీన దాదాపు 25 వేలమంది ఉపాధ్యాయులు ధర్నా చేసినట్టు త్రివేంద్రం వార్త.

ఛైర్మన్ హువాతో వాల్డీమ్ చర్చలు

పీకింగ్, ఆగస్టు 7—ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్డీమ్ నిన్న చైనా కమ్యూనిస్టు పార్టీ ఛైర్మన్ హువాతో రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

"ఐక్యరాజ్య సమితిని పటిష్టంచేయడం అవసరమని" ఛైర్మన్ హువా ఆయనతో అన్నారు.

ఛైర్మన్ హువాతో వాల్డీమ్ సమావేశం "స్నేహ సహృద్భావపూర్వకమైన వాతావరణంలో" జరిగినదని సమితి అధికార ప్రతినిధి సుదర్ప్ సింగ్ పేర్కొన్నారు. చైనాలోని ఇటీవలి పరిణామాలు, అంతర్జాతీయ పరిస్థితిపై వారు చర్చించారు.

సమితిలోని సహకారాన్ని చైనా కాంక్షిస్తున్నదని, హువా, చౌఎన్‌లై హయాములో అనుసరించిన విదేశాంగ విధానాన్నే చైనా కొనసాగిస్తుందని ఛైర్మన్ హువా చర్చలలో తెలిపారు.

చైనాలో వారంరోజులపాటు పర్యటనకై గత గురువారంనాడు ఇక్కడికి వచ్చిన వాల్డీమ్ శుక్రవారంనాడు చైనా విదేశాంగ మంత్రి హువాంగ్‌హువాతో అయిదున్నర గంటలసేపు చర్చలు జరిపారు.

శాలిస్‌బరీలో బాంబు పేలి 12 మంది మృతి

శాలిస్‌బరీ, ఆగస్టు 7— శాలిస్‌బరీలో డిపార్టుమెంటు స్టోర్‌లో పెద్దబాంబు పేలి 12 మంది మరణించారు. మరి 60 మంది గాయపడ్డారని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

కయిరోలో ఇల్లుకూలి 27 మంది మృతి

కయిరో, ఆగస్టు 7—కయిరోలో మొన్న నాలుగు అంతస్థుల భవనం కూలి 27 మంది మరణించారు. మరి 47మంది గాయపడ్డారు.

ఆత్యయికస్థితిలో ఆచార్యభావే ఆశ్రమంపై పోలీసులు దాడి జరిపిన ఉదంతం

న్యూఢిల్లీ, ఆగస్టు 7— ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవద్దనే హెచ్చరికగా 1976 జూన్‌లో పౌనార్‌లోని ఆచార్య వినోబాభావే ఆశ్రమంపై పోలీసులు దాడి జరిపారు.

క్రమశిక్షణ అవశ్యకమని పరోక్షంగా ఆత్యయికస్థితిని బలపరుస్తూ ఆచార్య భావే ప్రకటన చేసిన తర్వాత ఆరు నెలలకు శ్రీమతి ఇందిరాగాంధి సోవియట్ యూనియన్‌లో పర్యటన జరుపుతున్న కాలంలో ఈ దాడి జరిగింది.

"ఇందిరాగాంధి రెండు రూపాలు" (టు ఫేసెస్ ఆఫ్ ఇందిరాగాంధి) అనే శీర్షికతో ఉమావాసుదేవ్ రచించిన గ్రంథంలో ఈ ఉదంతం వెల్లడైంది.

ఆశ్రమాన్ని సోదాచేసి భూదానోద్యమ సాహిత్యం 250 ప్రతులను స్వాధీనపరచుకొన్నారని, సోదా జరుగుతున్నంతసేపు ఆగ్రహావేశపరులైన వేలాదిమంది వినోబా అనుయాయులను పోలీసులు దూరంగా వుంచారని "అజ్ఞాతోద్యమ కరపత్రాన్ని" ఉదహరిస్తూ ఆ గ్రంథంలో పేర్కొన్నారు.

ఈ దాడి జరిగిన కొన్ని రోజుల తర్వాత, ఆత్యయిక పరిస్థితిని రద్దుచేయాలని ఆచార్య భావే ఒకప్రకటన చేశారు. ఆత్యయిక పరిస్థితి కొనసాగుతుండగా ఆయన తీవ్రంగా ఆందోళన చెందారు. తత్ఫలితంగా గోవధ నిషేధం సమస్య పేరిట ఆయన నిరాహార దీక్ష జరిపారు.

సోవియట్ యూనియన్ నుంచి తిరిగి వచ్చిన తరువాత ఈ దాడిగురించి శ్రీమతి గాంధికి చెప్పగా తనకు తెలియదని ఆమె అన్నారు. "రాష్ట్ర ప్రభుత్వాలు తమకు తోచినట్టుగా వ్యవహరిస్తుంటాయి. ప్రజలు అదేమని అడిగితే ప్రధాని ఆ దేశాల ప్రకారం వ్యవహరిస్తున్నామని చెబుతారు" అని శ్రీమతి గాంధి అన్నట్టు ఈ గ్రంథం పేర్కొంటున్నది.

ఆచార్య భావే నిరాహారదీక్ష సాగిస్తున్నప్పుడు ఆయన ప్రాణాలను కాపాడాలనే తాపత్రయంతో అప్పటి ప్రధాని శ్రీమతి గాంధి కొన్ని చర్యలు గైకొనేట్టుగా సిఫారసు చేయించడానికై వార్తా మంత్రి సత్యేంద్ర నారాయణ్ సింహ, సంజయ్ గాంధిని కలుసుకొని అభ్యర్థించారు.

"ఒక వ్యక్తుడు దెబ్బతిస్తాడు. మనం లొంగిపోవలసిందేనా? ప్రభుత్వాన్నే మనం ఆయనకు పాదాక్రాంతం చేయవచ్చు" అని సంజయ్‌గాంధి అన్నట్టు ఆ గ్రంథం ఉదహరిస్తున్నది.

ఆచార్యభావే కార్యదర్శి నిర్మలాదేశ్‌పాండే అప్పటి రక్షణ మంత్రి బన్సీలాల్‌ను కలుసుకోగా ఆయన మరింత దురుసుగా మాట్లాడారు. "ఎంతోమంది ముసలివాళ్లు మరణించారు. గుజరాత్‌లో శ్రీ మొరార్జీ దేశాయ్ నిరాహార దీక్ష జరిపినప్పుడు తల ఒగ్గడంద్వారా మేము తప్పు చేశాము. తిరిగి అదేలాగు చేయబోవడం లేదు" అని బన్సీలాల్ అన్నట్టు గ్రంథం పేర్కొంటున్నది.

ఆలకురపాడు గ్రామంలో బి. జె. 104 కొత్తరకం హైబ్రిడ్ సజ్జపంట

ఒంగోలు సమీప గ్రామంలో సంకర సజ్జ సాగు

గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన 9 తాలూకాలతో ఏర్పడిన ప్రకాశం జిల్లాలో అద్దంకి, చీరాల తాలూకాలు నాగార్జునసాగర్ కాల్వల క్రింద సాగుకావడం వల్ల వాటిని అభివృద్ధి ప్రాంతంగా పరిగణించారు.

జిల్లాలో మిగిలిన ఏడు తాలూకాలు వర్షాధారంపై ఆధారపడి వుంది. ఈ ఏడు తాలూకాలలో వ్యవసాయాభివృద్ధి శాఖాధికారులు నూతన వరి వంగడాలను ప్రవేశపెట్టి ఆహారోత్పత్తి పెంచడానికి, జిల్లాలో వెనుకబడిన తనాన్ని రూపుమాపడానికి కృషి చేస్తున్నారు.

ఒంగోలుకు సుమారు 15 మైళ్ళదూరాన మూసినది ఒడ్డునగల ఆలకూరపాడు గ్రామాన్ని ఎన్నుకొని ఆ గ్రామ రైతాంగాన్ని ఉత్సాహపరచి, ఆ గ్రామంలోగల 150 ఎకరాల విస్తీర్ణంలో తక్కువకాలంలో అధిక ఉత్పత్తినిచ్చే నూతనరకమైన బి.జె. 104, యస్. హెచ్. బి-5 రకాల హైబ్రిడ్ సజ్జ పంటను ప్రవేశపెట్టి సాగు చేయించారు.

ఈ కొత్తరకం సజ్జ పంటను జిల్లాలో వ్యవసాయ శాఖవారు సుమారు 47 వేల హెక్టారులలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టి సాగుచేయించవలచారు కాని వర్షాభావం వల్ల నీటి వసతి తక్కువగా నున్నందున కేవలం 18 వేల హెక్టారులలో మాత్రమే సాగుచేసినట్టు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. వి. జనార్దనరావు తెలియజేశారు.

ఇంకను ఈ పంటను జిల్లాలో వేయడానికి 25 ఉన్నల విత్తనాలను సరఫరా చేయించామని కూడా తెలియజేశారు.

ఈ పంట సాగుచేయించిన ప్రాంతమైన ఆలకూరపాడు గ్రామానికి పత్రికా విలేకరులను తీసుకొని వెళ్ళారు.

వఱి వివరాలను అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ వివరిస్తూ, ప్రతి సంవత్సరం రైతాంగం వేయు సజ్జ పంట మూడు మాసాలకు దిగుబడికి వచ్చుటయే గాక ఎకరాకు కేవలం ఆరు క్వింటాల్స్‌కు మాత్రమే దిగుబడి వుంటుందని చెప్పారు.

ఈ నూతన రకపు పంట 85 దినాలకే చేతికి వచ్చునని, ఎకరాకు 12 నుంచి 20 క్వింటాల్స్ వరకు రాలుబడి వుంటుందని తెలియజేశారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలోని రాజు, పర్రినేలలలో వేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

ఈ రకం విత్తనాలు 5141 ఎ రకాన్ని, పాత హెచ్. బి-3 అనే రకాలను సంకరపరచి బి. బి. -జె104 నూతన రకం తయారుచేయుట వలన వెర్రి తెగులులాంటి రోగాల నుంచి పంటలు రక్షించబడి అధిక ఉత్పత్తి నిచ్చునని తెలిపారు. జిల్లాలో అధిక భాగం వెనుకబాటులోనై పంటఉత్పత్తి క్షీణించుట వలన జిల్లా అభివృద్ధి కొరకు నూతన రకాలను ప్రవేశపెట్టామని కూడా తెలియజేశారు.

రైతాంగానికి అధిక ఆదాయాన్ని సమకూర్చుతున్నందువలన తమ గ్రామ ఆయకట్టుకింద గల సుమారు 200 ఎకరాలలో 150 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 50 మంది ఈ కొత్తవంగడాలను నాటారు.

ఎకరాకు తమ ఖర్చు పోను వెయ్యి రూపాయలు నికరాదాయం వచ్చునని రైతులు తెలిపారు. ఈ పంటలో ఒకే విత్తనం 7 నుంచి 10 పిలకలు వేయుటవలన మామూలు సజ్జకన్న అధిక ఉత్పత్తి దిగుబడి చేయడాన్ని అవకాశాలిస్తున్నదనియు, దొప్పకూడా ఎక్కువగా చేస్తుందని అన్నారు.

ఈ పంట నీటిని బలాధిక్యతబట్టి దిగుబడి పెరుగుతుందన్నారు.

ఈ పంటను వేయుటలో రెండు పద్ధతులను అవలంబించవచ్చుననియు, ముందు నాటుపోసి మొక్కకు మొక్కకు నాలుగు అంగుళాల దూరంలో నాటిన పంట అధిక ఉత్పత్తి నిస్తుందని కూడా తెల్పారు. తమ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటి క్రింద ఒక నీటి పంపు పెట్టి మూసీనది నీరును 150 ఎకరాలకు నీరు పారించుచున్నామని, కాని మూసీ నీటిలో ఉప్పు కలియుట వలన పంట ఉత్పత్తి తగ్గుతున్నదని, నాగార్జునసాగర్ నీటిని మూసీనదికి పెట్టి సప్లయి చేయించిన రైతాంగానికి అధిక ఉత్పత్తితోపాటు ఆర్థిక ఆదాయాన్ని కూడా సమకూర్చుకోడానికి వీలుకలుగుతుందని కూడా తెల్పారు.

ఇంకను అదే గ్రామంలో అతి తక్కువ విస్తీర్ణంలో నూతన రకమైన ఎస్.ఎ. 1181 హైబ్రిడ్ నువ్వుపంటను వేయించారు. ఈ పంటపైన తెలాపిన సజ్జ పంటకన్న అతి తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో హెచ్చింపు ఆదాయాన్ని సమకూరుస్తున్నది. ఈ పంట 80 రోజులలో పంటకు వచ్చి ఎకరాకు కేవలం 150 నుంచి 200 రూపాయలు వ్యయంతో మూడు క్వింటాల్సు నువ్వు, ధాన్యాన్నిచ్చి వెయ్యి రూపాయల దాకా ఆదాయాన్ని సంపాదించుపెడుతుంది. ఈ పంట వేసిన భూమి రెండవ వ్యాపార పంట అయిన వర్జీనియా పొగాకుకు అనుకూల వాతావరణాన్ని కల్పించి రైతుకు సహాయపడుతుంది.

కాని, ఈ సంవత్సరం ప్రభుత్వం నుంచి ఈ రకం విత్తనాలు విరివిగా సరఫరాకాక తక్కువగా వచ్చినందువల్ల, కేవలం తాలూకాకు ఒకటి రెండు గ్రామాలలో మాదిరిగా వేయించారని తెలిపారు.

జిల్లాలో అధిక ప్రాంతం రాతిభూములు, పర్ర భూములు, మొదలగు నీటి వసతి లేని వర్షాధారం మీద ఆధారపడివున్నందున జిల్లాలో ఏర్పరచబడి, రైతాంగాభివృద్ధికొరకు నిర్మించబడిన కాల్వారేషన్లు ముందుకువచ్చి రైతాంగానీటివసతిని అభివృద్ధిచేసుకోడానికి వీలుగా బావుల త్రవ్వకానికి ఆర్థిక సహాయమొనర్చి నీటిని అభివృద్ధిచేసి, జిల్లా నూతన ఆర్థిక ఉత్పత్తి రకాలను ప్రవేశపెట్టిన జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి కాకపోయినా వ్యవసాయంగా అభివృద్ధి పొంది, జిల్లా వెనుకబడినతనం రూపుమాపుకోడానికి అవకాశాన్నిస్తుంది

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,
ఒంగోలు



అలకూరపాడు గ్రామంలో కొత్తరకపు హైబ్రిడ్ సజ్జను జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. వి. వైద్యనాథ అయ్యర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి. వి. జనార్దన రావులు పరిశీలించినప్పటి దృశ్యం

చిత్రసీమ

ప్రతిభగల తార ప్రభ

"నీవులేని ఆవిడి" చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైన ప్రభ ఇంతవరకు దాదాపు 25 చిత్రాలలో నటించి "ప్రతిభగల తార"గా పలువురి ప్రశంసలందుకున్నది ఈ నెల 2వతేదీసాయంత్రం మద్రాసులోని పామ్‌గ్రోవ్ హోటల్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి తేనేటివిందు నిచ్చింది ప్రభ.

"ఇవాళ నేను నటిగా మీ ముందు నిలబడానికి కారకులు నిర్మాత గంగాధరరావుగారు, దర్శకుడు బి. వి. ప్రసాద్‌గారు. "నీవులేని ఆవిడి" తర్వాత మళ్ళీ అంతటి మహోన్నతమైన పాత్రను ఇపుడు "ఇదెక్కడి న్యాయం" చిత్రంలో ధరించాను. ఈ చిత్రం తమిళ వెర్షన్‌లోకూడా నేనే నటించాను. తమిళ చిత్రం కూడా ఈ నెల 19 న విడుదల కాబోతున్నది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని—అదీగాక ఇంతకు ముందెన్నడూ మిమ్మల్నందరిని ఒకేసారి కలుసుకోని కారణంగా ఈ ప్రెస్ మీట్ ఏర్పాటుచేశాను. నా పురోభివృద్ధికి మీ సహకారం తోడ్పడిగలదని ఆశిస్తున్నాను" అన్నది ప్రభ పాత్రికేయులతో మాట్లాడుతూ!

ప్రభ నటించిన "ఇదెక్కడి న్యాయం" విడుదలైంది. జీవితంలో వసంతం, చరిత్రహీనులు, సుజాత, మరో నాలుగు చిత్రాలలోను ప్రభ ముఖ్యభూమికలు ధరిస్తోంది. జయప్రభ పేరుతో అటు తమిళ, మలయాళ భాషా చిత్రాలలో నటిస్తూ చక్కని పేరు తెచ్చుకుంటున్న ప్రభ త్వరలోనే కన్నడ చిత్రంలో నాయికగా కూడా నటించబోతున్నది. "హిందీ చిత్రాలలో అవకాశం వస్తే నటిస్తారా?" అని ఒక పాత్రికేయుడు ప్రశ్నించినపుడు-"బెండ్ కారు వస్తే కాదనను. కాని వున్న అంబాసిడర్ కారు పోకుండా వుంటే అంతే చాలు!" అన్నది చలోక్తిగా!

—మిక్కిలినేని జగదీష్‌బాబు.

"జీవితంలో వసంతం"లో ప్రభ

ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో గుర్లవల్లేరు గ్రామంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి. కోటిరెడ్డి జి.కె. ఫార్మ్లైడ్ అన్నంలో కలిపి ఎరగా తయారుచేసే విధానాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

ఎలుకల నిర్మూలన కార్యక్రమం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వలె గుడివాడ డివిజన్‌లో కూడా ఎలుకలబెడద విపరీతంగా వుంది ఈ ఏడాది వర్షాలు తగినంత లేనికారణంగా ఎలుకల వైర విహారానికి అడ్డులేకుండా వుంది

ఎలుకల బెడదను ఎదుర్కొనడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను, గుడివాడ, కైకలూరు తాలూకాలలో ఒక్కొక్క అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్‌ను నియమించారు. ఆయా తాలూకాలలో కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని ఎలుకల నిర్మూలనకు అవలంబించవలసిన పద్ధతులను ప్రదర్శనాత్మకంగా రైతులకు వివరించారు.

గుడివాడ తాలూకాలో గుర్లవల్లేరు, కేతవరం, వెణుతురుమిల్లి, కూరాడ గ్రామాలను కైకలూరు తాలూకాలో కోటనపల్లి, సోమేశ్వరం, వరహాపట్నం గ్రామాలను ఈ పథకం క్రింద దత్తత తీసుకొన్నారు. ఈ గ్రామాలలోని రైతాంగానికి ఉచితంగా ఎలుకలను చంపే మందులను ఇవ్వడమే కాకుండా సామూహికంగా ప్రదర్శనలను ఏర్పాటుచేసి మందును ఎరగాచేసి ప్రయోగించే పద్ధతులను చూపెట్టడం జరుగుతున్నది

జాయింట్ డైరెక్టరు శ్రీ పి. అమ్మిరాజు, జిల్లా డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరల్ శ్రీ డి. దక్షిణామూర్తి, గుడివాడ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ జి కోటిరెడ్డి స్వయంగా గ్రామాలకువెళ్ళి ప్రదర్శించారు.

ఎలుకలను చంపడానికి ప్రధానంగా రెండు పద్ధతులున్నాయి. మొదటిదానికు పాస్ఫేటును అన్నంలోగాని, బియ్యంలోగాని, ఇంకేదైనా ఎలుకలు తినే పదార్థములో కలిపి ఎరగా పెట్టడం. ఈ ఎరను తిన్న ఎలుకలు వెంటనే చచ్చిపోతాయి. ఎలుకలను నమ్మించడానికి మందుకలపని ఎరను ఒకటి రెండు రోజులు బొరియల వద్ద వేయాలి. ఆ తరువాతనే మందును కలిపిన ఎరను ప్రయోగించారు.

రెండవది అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్ళలను ఎలుకల బొరియలలో ప్రయోగించడం. ఈ బిళ్ళలను తడిపి ఒక్కొక్క కన్నంలో ఒక బిళ్ళనువేసి బొరియను గాలి చొరకుండా మట్టితో కప్పివేస్తారు. పుట్టు ప్రక్కలగల బొరియలన్నింటిని జాగ్రత్తగా గమనించి వాటిని కూడా కప్పివేస్తారు. లోపల వేసిన బిళ్ళలనుంచి ఒకవిధమైన విషపూరితమైన వాయువు (గ్యాస్) వెలువడుతుంది, ఈ వాయువుకు లోపల వున్న ఎలుకలన్నీ చనిపోతాయి. రెండువైపుల బొరియలను కప్పివేయడంలో జాగ్రత్త వహించాలి.

ఈ విధంగా ఎలుకలను నిర్మూలించడంలో రైతులకు తగినశిక్షణ వ్యవసాయ శాఖవారు ఇస్తున్నారు. పై పద్ధతులను అవలంబించేవ్యక్తిగతంగాకాంచెచుట్టుప్రక్కన గల రైతాంగం అంతా సమష్టిగా ఒకే కాలంలో ఈమందును ప్రయోగిస్తే పొలాలలో వున్న ఎలుకలన్నీ ఒకేసారి చచ్చిపోతాయి. రెండు మూడు లోపాలు ప్రయోగిస్తే ఎలుకల పీడ విరగడైపోతుంది.

దత్తత తీసికొనిన గ్రామాల రైతులు ఈ మందులను వ్యవసాయ డిపోలలోకాని ప్రయివేటు షాపులలోగానికొనుక్కోవచ్చు. గుడివాడ డిపోలో 15 కిలో గ్రాముల మందులు అమ్మకానికి సిద్ధంగా వున్నట్టు శ్రీ కోటిరెడ్డి తెలియచేశారు.

ఎలుకల సంతానోత్పత్తిని గురించి తెలిసి వీటివల్ల ఎంత ప్రమాదమో అర్థమవుతుంది. ఒక ఆడ ఎలుక తపాకు 6నుంచి 8 పిల్లలు పెడుతుంది. ఒక సంవత్సరంలో 6నుంచి 8 సార్లు పిల్లలను కంటుంది. ఈ దామాషా ప్రకారం చూస్తే 3 సంవత్సరాలలో ఒక ఎలుకల జంట సంతానం 3.54 కోట్లు అవుతుంది. ఈ ఎలుక పిల్లలు 12 నుంచి 14 వారాలలో పెద్దవి అవుతవి.

ఈ ఎలుకల వల్ల జరిగే నష్టం ఎక్కువగా ఆహారధాన్యాలకు ఉంటుంది. వీటివల్ల 10 నుంచి 15 శాతం వరకు ఆహారధాన్యాలను సారీనా నాశనం చేస్తుంటాయని అధికారుల అంచనా.

ప్రభుత్వం వీటిని గురించి ప్రత్యేకంగా అధికారులను నియమించింది. కాబట్టి వీరు వాటినిగూర్చి రైతులు తీసికోవలసిన జాగ్రత్తలు, నివారణోపాయాలను గురించి బాగా ఎత్తున ప్రచారంచేయాలి. కేవలం ఒకటి రెండు గ్రామాలను దత్తత తీసికొనడంలో సరిపోదు. అన్ని గ్రామాలలోను ఇలాంటి ప్రదర్శనలను ఏర్పాటుచేయడం, కరపత్రాలు పంచి ఇవ్వడం, సమావేశాలను ఏర్పాటుచేసి వీటివలన ఉపద్రవాలను వివరపరచడం లాంటి కొన్ని ప్రత్యేక పద్ధతులను అవలంబిస్తేనే తప్ప రైతాంగానికి ఈ సమస్యనుంచి విముక్తి లేదు. అధికారులు న్యాయం చేకూర్చలేదు. మందులు కూడా పుష్కలంగా లభ్యం అయ్యేటట్టు చూడాలి.

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
గుడివాడ

కరీంనగర్ సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యతరగతి, సన్నకారు రైతులు వ్యవసాయ కూలీల అవసరాలను తీర్చేందుకుగాను 1975లో కరీంనగర్‌లో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసింది.

వ్యవసాయేతరపనులు, ఇతర పనులకు అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసింది.

వ్యవసాయేతరపనులు, ఇతర పనులకు 1.50 కోట్ల రూపాయలు కేటాయిస్తూ 5 సంవత్సరాల ఒప్పందాన్ని రూపొందించి వివిధ వాణిజ్య సంస్థలద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నారు.

చిన్నతరహా నీటిపారుదల పథకం కింద కొత్తసేద్యపు బావులకు విద్యుత్ మోటార్లు, ఆయిల్ ఇంజన్లు అమర్చుటకు, పశుసంపర్థనకు, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రములు, దుక్కిదున్నుట కు భూమిని సాగుబడికి యోగ్యంగా చేయడం మొదలగు కార్యక్రమాలను పై సంస్థ ముమ్మరంగా చేపడుతుంది.

పై పనులు సక్రమంగా అమలుపరచుటకు అవసరమైన ఋణ సహాయం కేంద్ర సహకార బ్యాంకు, వ్యవసాయ బ్యాంకులు, ఇతర వాణిజ్య బ్యాంకులు తగుపిధంగా చేస్తున్నాయి.

పోచంపాడు ప్రాజెక్టు జలాలు అందుబాటులో లేని తాలూకా ప్రాంతాలైన కరీంనగర్, నిర్మల్ల, హుజురాబాద్‌లలోని సన్నకారు, మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కూలీలను ఇప్పటివరకు 11 వేల మందిని గుర్తించి ఎంపికచేశారు. ఇందులో 4300 మంది సన్నకారు రైతులుండగా, 1200 మంది హరిజన, గిరిజనులు, 3 వేల మంది వెనుకబడిన తరగతులవారు, పోగా మిగిలినవారు వ్యవసాయ కూలీలు. మధ్యతరహా రైతులు 6500 మంది వుండగా, 2700 మంది హరిజన, గిరిజనులు అయితే 3600 మంది వెనకబడిన తరగతులవారు పోగా, మిగతావారు వ్యవసాయకూలీలు.

ఇప్పటివరకు వివిధ రూపాలలో 5800 వ్యక్తులకు ఋణ సౌకర్యాలు కల్పించబడినవి. 1976–77 లో 4600 మందికి, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి 1200 మందికి అప్పులు పంచారు. ఇంకా ఒకరికాల పథకాల కింద 9 వందలమంది ఋణ దరఖాస్తులు పరిశీలించి, 20 లక్షల రూపాయలు ఆమోదించి మంజూరుకై వాణిజ్య బ్యాంకులకు పంపారు.

మే నెలాఖరువరకు మొత్తం 37,645 రూపాయలు 1452 మందికి సబ్సిడీ ల రూపంలో ఇచ్చారు. ఇందులో 1 లక్ష మేడిలవాడ వ్యవసాయ మార్కెట్‌కు, 1.37 లక్షలు మేలుజాతి గేదెలకు, 45,700 రూపాయలు వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాలకు, ఎద్దులు కొనుగోలుకు 40250 రూపాయలు, 57వేల గొర్రెలకు, 10 వేల విద్యుత్ మోటార్లు, ఆయిల్ ఇంజన్లకు, సామూహిక వ్యవసాయపు బావికి కరెంటు మోటారుకు 1500 రూపాయలు, క్రొత్త సేద్యపు బావులకు 5260 రూపాయలు, చేపల స్పేయర్లకు 530 రూపాయలు పంపిణీ చేశారు. 71 మోటల సేద్యపు బావులకు వ్యవసాయాభివృద్ధి బ్యాంకులద్వారా 75635 రూపాయలు ఇచ్చారు.

గత రెండు నెలలనుంచి సంస్థ మల్లంపల్లి, గంగిపెల్లి గ్రామాలకు అయిదు ఎలక్ట్రిక్ మోటార్లకు 4160 రూపాయలు, తిమ్మనపల్లి, గుండేడు, బ్రాహ్మణపేట, హుజురాబాద్‌లకు అయిదు సేద్యపు బావులకు 5300 రూపాయలు. కరీంనగర్, వేములవాడ, గంగాధర, హుజురాబాద్ సమితి గ్రామాలకు 39 ఆయిల్ యింజన్లకు 39 వేల రూపాయలు, 8 గొర్రెమందలకు 8 వేల రూపాయలు, 60 జతల దుక్కిదున్నుటకు 29 వేల రూపాయలు సబ్సిడీగా ఇచ్చారు.

నిర్మల్ల, వేములవాడ, హుస్నాబాద్, సుల్తానాబాద్ సమితులలో 204 మైక్రో పండలు, 189 అధికోత్పత్తి నిచ్చు వంగడాల వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటుకై రు. 56700/-లు సబ్సిడీగా చేశారు.

ఇటీవల జరిగిన గవర్నింగు బాడీ సమావేశంలో పాత సేద్యపుబావులకు "రహటు" బొక్కెనలు అమర్చుటకు 5 వందలమంది రైతులకు 7.5 లక్షల రూపాయలు, బావుల పూడిక తీతకుగాను 346 రైతులకు 4.5 లక్షల రూపాయలు మంజూరుచేయడానికి నిర్ణయాలు గైకొన్నారు.

ఈ విధంగా జిల్లాలో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ వ్యవసాయదార్లకు ఆర్థిక సహాయాన్ని అందుబాటు చేయడంలో సర్వతోముఖాభివృద్ధి సాధించడం జరిగింది. కాని ఇంకా ఎన్నో నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసివుంది అనుటలో సందేహంలేదు.

"ఆంధ్రజ్యోతి" విలేకరి
కరీంనగర్.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

1977 ఆగస్టు 8 సోమవారం
శ్రీ సింగభూపాల సంవత్సర
నిజ ఆషాఢ బ॥ నవమి: సా॥ 5-08
కృత్తిక: సా॥ 5-38
శేష వర్జ్యం: ఉ॥ 6-11 కు.
తరిగి వర్జ్యం: లేదు
* * *
1977 ఆగస్టు 9 మంగళవారం
శ్రీ సింగభూపాల సంవత్సర
నిజ ఆషాఢ బ॥ దశమి: రా॥ 7-19
రోహిణి: రా॥ 8-13
వర్జ్యం: ఉ॥ 11-21 నుంచి 1-17 వరకు
వర్జ్యం: రా॥ 2-27 నుంచి 4-13 వరకు

పార్వతీపురం ఆదర్శసంస్థ 'గాంధీసత్రం'

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం అనాథ సేవా సంఘం నిర్వహిస్తున్న గాంధీ సత్రానికి 17 ప్రత్యేక గదులు, 13 సాధారణ గదులు వున్నాయి. అవసర సదుపాయాలు మాత్రమే ఈ సత్రంలో వున్నాయి.

1945లో నెలకొల్పిన ఈ సత్రాన్ని ఈనాడు ఆదర్శ సంస్థగా గుర్తించి, ఆంధ్రప్రదేశ్ నుంచేకాక, అన్ని రాష్ట్రాల నుంచి వ్యాపారానికి సంబంధించిన ఏజంట్లు వచ్చి బస చేస్తూ వుంటారు. ఈ సత్రంలో దొంగతనాలు, మోసాలు, వ్యభిచార కార్యకలాపాలకు తావులేదు. గాంధీజీ పేరుకు తగినట్టుగా నిర్వాహకులు అతి శ్రద్ధాసక్తులతో దీనిని అభివృద్ధి చేశారు.

ఈ సత్రాన్ని 1940 లో శ్రీ నిరేల లచ్చయ్య అనే సాంఘిక సేవా కార్యకర్త తొలిసారిగా "అంబటి సత్రం"గా ప్రారంభించారు. ఆయన ప్రస్తుతం కీర్తిశేషులు.

కర్రలు, కూరగాయలు, మొదలయిన వాటిని దూర ప్రాంతాల నుంచి తెచ్చి అమ్ముకొనే పేదగిరిజనుల అలసటను తీర్చేందుకు ఆయన ఈ సత్రాన్ని రూపొందించారు. తాను, తన సహకార్యకర్తలు ప్రజల నుంచి విరాళంగా పోగుచేసిన కొద్ది ధనంతో చోళ్ళుకొని, వాటి పిండితో అంబలి తయారు చేయించి ఆ సత్రంలో పేదలకు పద్దించేవారు. కరువు కాటకాలలో ఈ అంబలి త్రాగి పేదలు ప్రాణాలను కాపాడుకొనే సంఘటనలు కూడా వున్నాయి. అనాథ సేవా సంఘం పేరున ఈ కార్యక్రమం కొనసాగేది.

గెంబలి చిరంజీవులు అనే దర్మకర్త 1945 లో తమ పూర్వులు నిర్మించిన ఈ సత్రమును ఈ అనాథ సేవాసంఘానికి అప్పగించారు. ప్రముఖ వ్యాపారి కాంగ్రెసు కార్యకర్త శ్రీ వెత్సా చిట్టి వీరాస్వామి అధ్యక్షులుగా శ్రీ బోటు జగన్నాథస్వామి కార్యదర్శిగా కార్యవర్గాన్ని అనాథ సేవా సంఘం పేరుతో ఏర్పాటు చేశారు. ఈ సంఘంలో వితరణశీలురైన, కార్యదక్షత గలిగిన 117 మంది కార్యకర్తలు సభ్యులుగా వుండేవారు.

అగ్నిబాధితులకు తక్షణ సహాయం అనాథ శ్రీలకు, నిరుపేదలకు వస్త్రదానం అన్నదానం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాత్మకమైన కార్యక్రమాలను ఎన్నో వారు నెరవేర్చారు.

1948 కి ఈ సంఘంలో 216 మంది సభ్యులు చేరారు. ఉద్బాలు పట్టుకొని ఇంటింటికి వెళ్ళి వారానికి ఒకసారి ఏరాళాలను సేకరించేవారు. ఈ విధంగా చందాల రూపంలో వసూలైన 2,491 రూపాయలతో 1948 లో అప్పటికే శిథిలావస్థలోవున్న సత్రాన్ని పునర్నిర్మించి "గాంధీసత్రం"గా రూపొందించారు.

ఈనాడు ఆ సత్రంలో ముగ్గురు గుమస్తాలు, ఇద్దరు వాచ్‌మన్‌లు, ఇద్దరు స్వీపర్లు మొదలైన వారితో తొమ్మండుగురు నిత్యం పనిచేస్తున్నారు. సత్రానికి మేడ గదులను కూడా నిర్మించి ప్రత్యేక రూములుగా ఏర్పాటుచేశారు.

ప్రతి సంవత్సరం వీరు సుమారు తొమ్మిది వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. రాబడిని ప్రతిరోజూ బ్యాంకులో జమకడుతూ వుంటారు.

ఆదర్శ సంస్థగా అభివృద్ధి పరచిన ఈ గాంధీ సత్రాన్ని ఇటీవల ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు తమ ఆధిపత్యం కింద కు తీసుకున్నారు.

చట్టరీత్యా ప్రభుత్వం యాజమాన్యం వహించినా ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిర్వాహకులు పూర్తి స్వేచ్ఛను కలిగించడం అవసరమని పౌరులు అభిప్రాయపడుతున్నారు.

"ఆంధ్రజ్యోతి" విలేకరి
పార్వతీపురం.

నరసాపురంతాలూకాలో పూర్తయిన మురుగు నివారణ పథకాలు

కృష్ణా-గోదావరి డెల్టా మురుగు నివారణ పథకం కింద నరసాపురం తాలూకాలో అనేక మురుగు కాల్వల త్రవ్వకాన్ని విజయవంతంగా ముగించారు.

ఏలూరు రెండవ డ్రయినేజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎ. వి. సుబ్బారావు, పాలకొల్లు సబ్ డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. అప్పారావు పర్యవేక్షణలో నాగిన ఈ పథకంలో తూర్పు కుక్కలేరు, కొజ, పాలకొల్లు, ఆవ మొదలయిన పెద్ద మురుగు కాల్వలు, వాటిలో పడు చిన్న మురుగు కాల్వలను అనేకం త్రవ్వారు.

సుమారు ఏడు లక్షల రూపాయల వ్యయంతో రైతులకు ఉపయోగకారి అయిన ఈ మురుగు నివారణ పథకం పూర్తయిన పిదప ఈ ప్రాంతం రైతులలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

—ఆంధ్రజ్యోతి విలేకరి
పాలకొల్లు.

జన వాక్యం

ప్రభుత్వ ఉపకార వేతనాలు

ఆంధ్రప్రదేశ్‌లోని ఓరియంటల్ కళాశాలలో విద్య నభ్యసించే విద్యార్థులకు ప్రోత్సాహమునుబట్టి ప్రభుత్వం "మెరిట్ స్కాలరుషిప్పులను మంజూరు చేస్తుంది. అలాగేఇతర కళాశాల హాస్టలులో వుండే విద్యార్థులకు వలె ఓరియంటల్ కళాశాల అనుబంధహాస్టల్సులో వుండే విద్యార్థులను కూడాఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు సాంఘిక సంక్షేమశాఖ ఉపకారవేతనాలు మంజూరుచేస్తుంది. దీనికి దీపతనపు ప్రాంపదిక కాగా, విద్యాశాఖ మంజూరుచేసే మెరిట్ స్కాలరుషిప్పులను 45 శాతం మార్కులు వచ్చినవారికిమాత్రమే అర్హులు. కాని హరిజనులు, వితంతువులు, అంగవైకల్యంగల అభ్యర్థులను ఈ ప్రమాణకు కావలసిన కనీస అర్హతలు అవసరం లేకుండా స్కాలరుషిప్పులు పొందడానికి అర్హులు.

కాని పేదతనం ప్రాతిపదిక మీద మంజూరుచేసే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ అన్ని కులములవారికి విపక్షత లేకుండా వితంతువులు, అంగవైకల్యం కల్గినప్పటికి 50 శాతం తక్కువ వచ్చిన వారు అర్హులు కానందున హాస్యాస్పదంముఖ్యంగా విద్యాశాఖ 45 శాతం మీద హరిజనులకు పరీక్షలలో ఉత్తీర్ణులైనంత మాత్రాన మంజూరు చేస్తున్నప్పుడు సాంఘిక సంక్షేమశాఖ విధించే షరతులు శోచనీయం. అంతే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సాంఘిక సంక్షేమ శాఖ "ఆదాయపు సర్టిఫికెట్లు" తల్లిదండ్రుల ధృవపత్రము మీద అంగీకరించుచున్నప్పుడు ఆ ప్రభుత్వంలోని విద్యాశాఖ ఆదాయపు సర్టిఫికెట్లు తహసీల్‌దార్ల వద్ద నుంచి మాత్రమే అంగీకరించడము సమంజసవిచిత్రంగా వున్నది.

సాంఘిక సంక్షేమశాఖ ఆదాయపు సర్టిఫికెట్లు తల్లిదండ్రుల ధృవపత్రములమీద అంగీకరించుచు, వారి కులము నిర్దేశించు సర్టిఫికెట్లు మరల ప్రభుత్వపు గెజెటెడ్ ఆఫీసర్లనుంచి పొందవలెనని నిర్ణయించుట హాస్యాస్పదం. ఈ కుల సర్టిఫికెట్లు కూడ తల్లిదండ్రుల ధృవ పత్రములమీద అంగీకరించవచ్చునగదా! అందుచేత తల్లి దండ్రులు విద్యార్థులు ఆఫీసుల చుట్టు తిరగడాన్ని నివారించడానికి కుల సర్టిఫికెట్లుకూడా తల్లిదండ్రులు ధృవపత్రాలమీద అంగీకరించవలెను అలాగే దీపతనపు ప్రాతిపదిక మీద మంజూరుచేసే సాంఘిక సంక్షేమ స్కాలరుషిప్పులు ప్రజలను పూర్తిగా విస్మరించవలెననియు, అలా కానిచో విద్యాశాఖ ప్రాతిపదికపైన అంగీకరించవలెనని కోరుచున్నాను.

అయ్యగారి వీరేశ్వరరావు,
జర్నలిస్టు, తణుకు

భిక్షాటన నిషేధావశ్యకత

ప్రస్తుతం మన దేశంలో బిచ్చగాళ్ళ సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. అనేక పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, అధిక జనాభా దీనికి మూలహేతువు అవుతున్నది. బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సినిమాలు, దేవాలయాలు అనేకచోట్ల తారసపడికాలాన్ని వృధాపరిచుటమే కాకుండా, ప్రయోజకత్వం ఎంతో చెడువాతావరణాన్ని సృష్టిస్తున్నారు. "నేటి బాలలంతా రేపటి పౌరులన్న" దేశనేతల అభిప్రాయాలను కాలరాచి వీరు తమపిల్లల వ్యక్తిత్వాలను మంటకలుపుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించక పోయినట్లయితే అనేక ప్రధానసమస్యలు తలెత్తుతాయనుటలో సందేహంలేదు. ఈ భిక్ష

'శ్రీజగ్‌జీవన్‌రామ్‌ను గుండెజబ్బురోగిగా ప్రకటించడానికి తనపై ఒత్తిడి'

—డాక్టర్ కరోలి తెలిపినట్టు శ్రీ రాజ్‌నారాయణ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 6—లోక్‌సభ ఎన్నికలకు ముందు శ్రీ జగ్‌జీవన్‌రామ్ గుండెజబ్బుకు గురి అయినట్టు ప్రకటించి, ఆయనను వదకపై నుంచి లేవకుండా చేయమని తనపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరిగిందని రాష్ట్రపతి వైద్యుడు, గుండె జబ్బుల నిపుణుడు అయిన డాక్టర్ ఆర్. కె. కరోలి తన కొక లేఖ వ్రాసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ వేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఆరోగ్యమంత్రిత్వశాఖలోని ఓ సీనియర్ అధికారి ఆ విధంగా చేయవలసిందిగా తనను కోరినట్టు డాక్టర్ కరోలి పేర్కొన్నారని ఆయన అన్నారు.

అయితే, ఆ అధికారి చెప్పిన విధంగా చేయడానికి డాక్టర్ కరోలి వ్యతిరేకించి, ఆయనను బయట ఉంచి వెళ్ళవలసిందిగా కోరారు. ఉన్నత వర్గాల ఆ దేశం మేరకు తాను ఆ విధంగా వ్యవహరిస్తున్నానని, తాను చెప్పిన విధంగా నడుచుకోకపోతే డాక్టర్ కరోలిని అరెస్టుచేసే అవకాశం కూడా వున్నదని ఆ అధికారి చెప్పినట్టు ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

డాక్టర్ కరోలి వ్రాసిన ఉత్తరాన్ని తాను ప్రధానికి పంపినట్టు శ్రీ రాజ్‌నారాయణ్ తెలియజేశారు.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వ్యవహారాలపై నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ శ్రీ రాజ్‌నారాయణ్ పై విషయం వెల్లడించారు.

రెండు రోజులక్రిందట శ్రీ రాజ్‌నారాయణ్ ఒక స్వల్పవ్యవధిప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఎన్నికల ప్రచార సమయంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కదలకుండా చేయడానికి ప్రయత్నం జరిగినట్టు వెల్లడించారు.

వాతావరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6— తెలంగాణా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లలో ఋతువవనాలు బలహీనంగా వున్నాయి. దక్షిణ తెలంగాణాలో వర్షపాతం అక్కడక్కడా. ఉత్తర తెలంగాణా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లలో చెదురుమదురుగాను వుండగా రాయలసీమ అంతటా వాతావరణం పొడిగా వున్నది.

రాగల 48 గంటలలో తెలంగాణా, శ్రీకాకుళం విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో ఒకమాదిరి మంచిదారీవర్షాలు. రాష్ట్రంలోని మిగిలిన ప్రదేశాలలో చెదురుమదురు వర్షాలువచ్చే హామీలు వున్నాయి.

భద్రాచలంలో ఒకసెంటీమీటరు వర్షపాతం రికార్డు అయింది.

నగరంలో వాతావరణం: గరిష్ఠం: 88 డిగ్రీలు, కనిష్ఠం: 73 డిగ్రీలు. గాలిలో తేమ: 77 శాతం; వర్షపాతం: 0.4 మిల్లీ మీటర్లు.

కాంగ్రెస్ నాయకుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు

అపోహల తొలగింపుకు కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 6—ఒకవైపు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి మరొక వైపు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ లకుమధ్య "అపోహ"లను తొలగించే ప్రయత్నంలో భాగంగా నేడు కాంగ్రెస్ నాయకుల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి.

శ్రీమతి గాంధి నేటి సాయంత్రం శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంటికి వెళ్ళి ఆయనతో 17 నిమిషాల సేపు చర్చలు జరిపారు. కాంగ్రెస్ అధ్యక్షునితో విభేదాలు పరిష్కరించు కొనడం కోసం ఆమె ఈ చర్చలు జరిపారు.

అంతకుముందు కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు శ్రీ వి. బ్రహ్మానందం, శ్రీమతి గాంధి, శ్రీ చవాన్ శ్రీ రెడ్డి లతో విడి విడిగా చర్చలు జరిపారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికితానుహాజరుకాగలవని శ్రీమతిగాంధి శ్రీ రెడ్డికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులైన తర్వాత ఒక్క వర్కింగ్ కమిటీ సమావేశానికి కూడా శ్రీమతి గాంధి హాజరు కాలేదు. ఆమె కూడా కమిటీలో నామినేటెడ్ సభ్యురాలు. ఆమె పార్లమెంటరీ బోర్డు సమావేశాలకు కూడా ఇంతవరకు హాజరు కాలేదు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం దేశంలో ఆర్థిక, రాజకీయ పరిస్థితి సమీక్షిస్తుంది. పార్టీలో ఇటీవల కన్పిస్తున్న ముఠా ధోరణులను కూడా వర్కింగ్‌కమిటీ పరిశీలిస్తుంది.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి తర్వాత పార్టీ అధ్యక్షపదవిని వదలుకున్న శ్రీ డి. కె. బారువానుకూడా రేపటి వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరు కావలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వర్కింగ్ కమిటీసభ్యులు, శాశ్వత ఆహ్వానితులతోపాటు కాంగ్రెస్ ముఖ్యమంత్రులనుకూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు.

నేటి సాయంత్రం రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇంటిలో విందుకు కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ హాజరుకావడం విశేషం. "విందు దౌత్యం"కొత్త పుంతలు తొక్కినట్టుగా కన్పిస్తున్నది.

శ్రీమతి గాంధి నేడు శ్రీ బ్రహ్మానంద రెడ్డిని ఆయన ఇంటివద్ద కలుసుకొనడానికి ముందు శ్రీ చవాన్‌ను కూడా ఆయన నివాసంలో కలుసు కున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు

ఆగస్టు మూడవ వారంలో ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పునర్వ్యవస్థీకరణ త్వరలోనే తుది మెరుగులు దిద్దుకోనున్నట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ నెల మూడవవారంలో ఢిల్లీ సందర్శిస్తారని, అప్పుడు కొత్త ఏ. ఐ. సి. సి. స్వరూప స్వభావాలపై తుది నిర్ణయం తీసుకుంటారని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి సన్నిహిత వర్గాలు సూచించాయి.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని విషయంలో మార్పుచేయవలసి వస్తే ఆ పదవిని కూడా ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు స్వీకరించాలన్న సూచనవల్ల పెక్కుమంది కాంగ్రెసు లెజిస్లేటర్ల మనుకూల్యాన్ని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

అయితే, ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి ఎట్టి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదని తెలుస్తున్నది.

ఈ నెల 9న కాంగ్రెస్ సోషలిస్ట్ ఫోరం జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 6— కాంగ్రెస్‌పార్టీ సమష్టి నాయకత్వం ప్రాతిపదికగా, ప్రజాస్వామ్య పద్ధతులలో పని చేయడం కోసం కాంగ్రెస్ సోషలిస్ట్ ఫోరం కృషి చేస్తుంది. ఫోరం జాతీయ సదస్సు ఈనెల తొమ్మిదవ తేదీన ఇక్కడ జరుగనున్నది.

దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరౌతున్న ఈ సదస్సుకు మాజీ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ప్రారంభోత్సవం చేస్తారు.

జనతాపార్టీ ప్రజాస్వామ్య సోషలిస్ట్, సెక్యులర్ పార్టీగా రూపొందగల్గడం సందేహాస్పదమేనని ఫోరమ్ సదస్సు నిర్వాహక సంఘం నాయకులు అన్నారు.

పార్టీ నిర్వహణా పద్ధతిని మార్చుకుని, గత కొద్ది సంవత్సరాలుగా ఏర్పడిన వైషమ్యాలను పరిష్కరించుకుంటే జనతా పార్టీకి కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయంగా నుండగలదని వారు పేర్కొన్నారు.

అధికార పార్టీలో సహా, అభ్యుదయ, ప్రజాస్వామ్య శక్తుల సహకారం తీసుకోగల్గిన, ప్రజా ప్రయోజనాలుగల పెక్కు సమస్యలు వున్నట్టు ఫోరమ్ నాయకులు పేర్కొన్నారు.

హరిజనుల ప్రయోజనాల రక్షణకు జనతా పార్టీ దీక్ష

—శ్రీ చంద్రశేఖర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 — జాతి పితా మహాత్మాగాంధి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌వంటి ఆత్మ త్యాగంచేసే మహా పురుషులవల్ల ఉత్తేజం పొందిన తమ పార్టీ, హరిజనులు, సమాజంలోని బలహీన వర్గాల వారి ప్రయోజనాలపరిరక్షణకు దీక్ష వహించిందని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ వక్కాణించారు.

హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలకు ఆందోళన వ్యక్తంచేస్తూ కాంగ్రెసుకు చెందిన హరిజన ఎం. పి. శ్రీ ఆర్. కృష్ణ వ్రాసినలేఖకు శ్రీ చంద్రశేఖర్ జవాబిస్తూ పై విషయం పేర్కొన్నారు.

దళితవర్గాల వ్యక్తంచేయదగిన మనోభావాలు, కాంగ్రెస్‌పాలన ఆచరణలో తప్పిదాలుచేస్తే ప్రజలు జనతా పార్టీని కూడా క్షమించరన్న విషయంలో తాను అప్రమత్తంగానే వున్నానని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

దేశ జనభాలో 32 శాతం వున్న షెడ్యూలు కులాలు, జాతుల సమస్యను ఎవరూ తక్కువగా అంచనా వేయజాలరని, వారింకా పెట్టె చాకిరీలోను, దాసత్వంలోను వున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ 30 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిందని, సమస్యల పరిష్కారానికి ఎన్నో ప్రతిపాదనలు చేసిందని, అయితే ఫలితం నిరాశ చెందేట్టువుందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

శ్రీమతి గాంధి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో చేసిన కృషి ఇలా వుండగా, ఇంకా ఆమెనే ఆరాధించడం కొనసాగించేదారుంటే, అది వారి వ్యవహారమేనని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి చేసి చూడ్డా వున్నవారి మూలంగానే, తాను చేసిన తప్పులు, పైపల్లాలనుంచి జరుగుపడలేలేపోయిందనేవాదనను తాను అంగీకరించనని ఆయన అన్నారు.

ఈ వర్గాల సమస్యను పరిష్కరించడానికి, ప్రజలను దోపిడీ చేయడానికి కారణమైన ప్రాథమిక వ్యవస్థపైనే దెబ్బతీయాలని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. సాంఘిక ఆర్థిక వ్యవస్థ మారాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధి భావాలకు అనుగుణంగా సమగ్రమైన సాంఘిక, ఆర్థిక మార్పు జరగాలన్నారు.

ఇండియా, బంగ్లాల మధ్య విభేదాలు మరింత తగ్గింపు

గంగాజలాలచర్చలపైసంయుక్త ప్రకటనవెల్లడి

ఢాకా, ఆగస్టు 6— గంగా జలాల పంపిణీపై గత పది రోజులుగా చర్చలు జరుపుతున్న ఇండియా, బంగ్లాదేశ్ అధికార ప్రతినిధివర్గాలు తమ మధ్యగల విభేదాలను మరింతగా తగ్గించగలిగాయి. చర్చలు నేడు ముగిశాయి.

రెండు ప్రతినిధివర్గాలు నేటి మధ్యాహ్నం గంటసేపు లాంఛనంగా సమావేశం జరిపాయి. ఆ తర్వాత ఉభయ ప్రతినిధి వర్గాల నాయకులు శ్రీ జగత్ మెహతా, బి. ఎం. అబ్బాస్‌లు సమావేశం జరిపారు.

ప్రస్తుతం జరుగుతున్న అధికార స్థాయి చర్చలలో పురోగతికి సంబంధించి, సంయుక్త ప్రకటనలో "అనుకూలంగా చిత్రించడం" జరిగిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి, ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జగత్ మెహతా పత్రికల వారితో అన్నారు.

"మేం పురోగతి సాధించాము"అని ఆయన అన్నారు. సమస్యలు ఒకదాని కొకటి ముడిపడి వున్నాయని, అవి మొత్తం సమస్యలో భాగాలని శ్రీ మెహతా చెప్పారు.

ఒప్పందానికి రావడంలోనం సమస్యను వివరంగా చర్చించామని బంగ్లా ప్రతినిధి వర్గం నాయకుడు బి.ఎం. అబ్బాస్‌అన్నారు. రెండు దేశాల మధ్య విభేదాలు మరింత తగ్గాయని ఆయన పేర్కొన్నారు.

'గంగా జలాల పంపిణీ సమస్యపై చర్చలు జరగడం ఇది రెండవ పర్యాయం. నేటి చర్చలు ముగిసిన అనంతరం జారీ అయిన సంయుక్త ప్రకటనలో "చర్చలు సౌహార్దాపూర్వక వాతావరణంలో, స్నేహపూర్వకంగా జరిగాయని" పేర్కొన్నారు.

దీర్ఘకాలిక, స్వల్పకాలిక పరిష్కారాలను పరిపేష్టించే సమస్యపై వివిధ దృక్కోణాల నుంచి క్షుణ్ణంగా చర్చించినట్టు కూడా ప్రకటనలో తెలిపారు.

చర్చలు వచ్చే నెలలో ఢిల్లీలో తిరిగి ప్రారంభమవుతాయి.

సిబ్బందికి జీతాల చెల్లింపులో జాప్యం: గుంటూరులో రెండు విద్యా సంస్థలలో ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 6— స్థానిక టి.జె.పి.ఎస్. కళాశాల సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడంలేదు. శారదా నికేతన్ ప్రాథమిక పాఠశాల, ఇండస్ట్రియల్ క్లాసు టీచర్లకు ఏడు నెలల జీతాలు, నికేతన్‌లోని తదితర ఉపాధ్యాయులకు రెండునెలల జీతాలు బకాయిపడి ఉన్నారు.

తమ జీతాలు సక్రమంగా చెల్లించాలని ఉద్యోగాలలో ప్రమోషన్లు కల్పించాలని తమ సర్వీసులను వర్మినెంటు చేయాలని, సంవత్సరాల తరబడిగావున్న బకాయిలను చెల్లించాలని కోరుతూ టి.జె.పి.ఎస్ కళాశాల సిబ్బంది కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తున్నారు. కళాశాల సిబ్బంది కొన్నిసార్లు నిరసన సూచకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి తరగతులకు హాజరవుతున్నారు.

కళాశాల సిబ్బంది సంఘం కార్యాచరణ విభాగం అధ్యక్షుడు శ్రీ ఎం. రమాకాంతరావు ఈ క్రింది విధంగా తెలియజేశారు:

కళాశాల సిబ్బందికి 1977 ఏప్రిల్, మే, జూన్, జులై మాసాలకు జీతాలు చెల్లించలేదు. కడచిన సంవత్సరాలలో భవన నిర్మాణాలకై తీసుకున్న బ్యాంకి ఋణాలను చెల్లించడానికై ట్యూషన్‌ఫీజు విడులను తరలించడం జరిగింది. సిబ్బంది వద్దనుంచి దొనేవన్ల పేరుతో నిర్బంధంగా పెద్ద మొత్తాన్ని యాజమాన్యం వసూలుచేసింది.

ఉద్యోగుల నియామకం, తొలగింపు, వారి సర్వీసులను క్రమబద్ధం చేయడం మొదలైనవి సక్రమంగా పాగించడంలేదు. కళాశాల సిబ్బందితో జిల్లా విద్యాశాఖాధికారి జరిపిన సమావేశంలో సిబ్బంది జీతాల నుంచి ఇంతవరకు 16 లక్షల రూపాయలు మినహాయించినట్టు యాజమాన్య అంగీకరించినట్టు శ్రీ రమాకాంతరావు ఆరోపించారు.

శారదా నికేతన్ ఇండస్ట్రియల్ క్లాసు టీచర్లకు ఏడు నెలలుగా, తదితర అధ్యాపకులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని నికేతన్ సిబ్బంది ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

శ్రీమతి గాంధిచే పైళ్ళ ధ్వంసం వార్త ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—తన పూర్వపు అధికార నివాసంలో ప్రభుత్వ పైళ్ళను ధ్వంసం చేసినట్టు వచ్చిన ఆరోపణను మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తిరస్కరించారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయికి ఆమె లేఖవ్రాస్తూ, ప్రధానిగా తాను అధికారంలో వున్నప్పుడు నివసించిన భవనంలో పైళ్ళను కాల్చివేసినట్టు వచ్చిన వత్తికా వార్తలను ప్రస్తావించారు.

"అధికార పైళ్ళను ధ్వంసం చేయలేదని స్పష్టం చేయదలిచాను. వాస్తవానికి అధికార పైళ్ళు ఏవీ ఆ ఇంటిలో లేవు" అని ఆమె చెప్పారు.

అదనపు భూమిశిస్తు నిలుపుదల

ముఖ్యమంత్రికి, గవర్నరుకు నెల్లూరుజిల్లా రైతుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— నెల్లూరు జిల్లాలోని అనేక గ్రామాలలో వసూలు చేస్తున్న అదనపు భూమిశిస్తును నిలిపివేయవలసిందిగా కోరుతూ ఆ జిల్లా రైతు ప్రతినిధులు గవర్నరు, ముఖ్యమంత్రులను కలుసుకుని విజ్ఞప్తులు సమర్పించారు. ఈ ప్రతినిధి వర్గానికి జనతా నాయకులు శ్రీయుతులు జి.సి. కొండయ్య, వై. సి. రంగారెడ్డి, నానాదాస్, ఎస్. రాజగోపాలరెడ్డి, సి. వెంకటస్వామిరెడ్డి నాయకత్వం వహించారు.

ఎనిమిది నెలలు నీటి సరఫరా చేసినప్పుడు మాత్రమే అదనపు శిస్తు వసూలు చేయాలని, ప్రభుత్వం ఆ విధంగా సరఫరా చేయని కారణంగా, అదనపు భూమి శిస్తు వసూలు చేయడం అన్యాయమని రైతు ప్రతినిధులు స్పష్టంచేశారు.

ప్రతిపక్ష నాయకునికి ప్రత్యేక సౌకర్యాల కల్పనకు బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 6— పార్లమెంటు ఉభయ సభలలోని ప్రతిపక్ష నాయకులకు శాసనపరంగా పరిగణన, వేతనం చెల్లింపు, మరికొన్ని ఇతర సదుపాయాల కల్పనను వీలు కల్పించే బిల్లును నేడు లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రవీంద్రవర్మ ప్రవేశపెట్టారు.

ప్రతిపక్ష నాయకునికి నెలకు 2250 రూపాయల వేతనం, ఉచిత గృహవసతి, ప్రయాణ భత్యం, ఉచిత వైద్య, టెలిఫోన్, సెక్రటేరియెట్ సదుపాయాలు లభిస్తాయి.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ముఖ్యమైన పాత్ర వున్నదని, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలలో ప్రతిపక్ష నాయకులకు పరిగణన వున్నదని ఆయన వివరించారు.

సిరిసిల్లలో దంతవైద్యం

లయన్స్ క్లబ్ అధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, ఆగస్టు 7— సిరిసిల్ల లయన్స్ అధ్వర్యాన ఇక్కడ ఏడువందల మందికి దంతచికిత్స చేయించారు.

వెంటనే సర్జన్లు డాక్టర్ ప్రేమానంద్, డాక్టరు జగన్నాథరావు, డాక్టరు జి. రాజు చేందర్, డాక్టరు బి. శంకర్, డాక్టర్ వెంకటాచారి, డాక్టరు రూబెన్ ఈశ్వరిలతో చికిత్స చేశారు.

అక్కడ ఆ సాయంత్రం జరిగిన సభకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టరు రఘుపతిరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. జనార్దన్ వివేదికను సమర్పించారు.

శ్రీయుతులు ఉమాశంకర్, డాక్టరు జగన్నాథరావు, కె. పుల్లయ్య, డాక్టర్ రూబెన్, సి. శంకర్, ప్రేమానందం ప్రసంగించారు.

శ్రీ ముత్యంరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ అక్కల కోటయ్య విమర్శ

విజయవాడ, ఆగస్టు 6— నిల్వవున్న చెనేతవస్త్రాలకొనుగోలుగురించి చేనేతశాఖ మంత్రి శ్రీ కె.వి. కేశవులు ప్రకటనసమస్య పరిష్కారం కోసం కంటె, బాధ్యతను తప్పించుకోవడానికి చేసే ప్రయత్నంగా ప్రకాశం జిల్లా చేనేత కాంగ్రెసు కార్యాచరణ సంయోధ్యక్షుడు శ్రీ అక్కల కోటయ్య విమర్శించారు.

శ్రీ కోటయ్య నేడు ఒక ప్రకటనచేస్తూ చేనేత రంగానికి రిజర్వు చేసిన వస్త్రాలను మిల్లులు, మరమగ్గాలు తయారుచేయకుండా విధించిన నిషేధాన్ని గట్టిగా అమలుపరచకుండా, నూలు, రంగులుసరసమైన ధరలకు అందజేయకుండా తాత్కాలిక ఉపశమనం కలిగించి ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

అగస్టు 16వతేదీనుంచి చీరాల తాలూకా ఆఫీసు ఎదుట నిరాహారదీక్ష జరుగుతుందని కూడా ఆయన ప్రకటించారు.

నేత పనివారికి బ్యాంకులు కల్పిస్తున్న పరపతి సౌకర్యాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 7— ఇటీవల ఇక్కడ ఐదురోజులపాటు జరిగిన నేతపనివారి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ దిల్‌సుఖ్‌రామ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 122 లక్షలమంది శ్రామికులలో 70 లక్షలమంది ఫారమ్ కార్మికులు అని, 40 లక్షల మంది నేతపనివారు అని అన్నారు. 40 లక్షల మంది నేత పనివారికి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకొనడానికి బ్యాంకులు ఆర్థిక సహాయం చేస్తున్నాయని ఆయన పేర్కొంటూ, శ్రీకాకుళం జిల్లాలోని వాణిజ్య బ్యాంకులు నేతపనివారికి, జాలర్లకు పెద్దఎత్తున పరపతి సౌకర్యాలు కల్పించడం హర్షదాయకం అని అన్నారు. బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం పొందేవారు తమ వృత్తుల ద్వారా లాభాలు గడించి వాటినుంచి కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని, ఆ విధంగా కూడబెట్టుకొన్న డబ్బుతో ఆర్థిక ప్రమాణాలను పెంచుకొని సుఖమయమైన జీవితాన్ని గడపవలసిందిని శ్రీ సుఖ్‌రామ్ సలహా ఇచ్చారు.

సమావేశానికి నెహ్రూ యువక కేంద్రం యూత్ కోఆర్డినేటర్ శ్రీ పి. దొరస్వామి నాయుడు అధ్యక్షత వహించారు.

తొలుత ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి బ్రాంచి మేనేజర్ శ్రీ హెచ్. ఎస్. ఆంజనేయులు సభికులకు స్వాగతం చెప్పి, తమ సంస్థ 200 మంది నేతపనివారికి నూలు కొనడానికి 2.5 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేసినట్టు తెలియజేశారు.

సభలో శ్రీ దిల్‌సుఖ్‌రామ్ 22 వేల రూపాయల మేరకు బ్యాంకి ఋణాలను పంపిణీ చేశారు.

అకాలీదళ్ అధ్యక్ష పదవికి శ్రీ మోహన్‌సింగ్ తుర్ రాజీనామా

అమృతసర్, ఆగస్టు 6 — అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ మోహన్‌సింగ్ తుర్ నేడు తమ పదవికి రాజీనామా చేశారు.

దళ్ కార్యదర్శిగా గియానీ అజ్మీర్ సింగ్‌ను తరిగి నియమించాలని దళ్ కార్యవర్గం గైకొన్న నిర్ణయానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. శ్రీ తుర్ పార్లమెంటు సభ్యుడు కూడా.

చైనా ఆరోపణలకు ఇండియా తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 6— భారత దేశంలోని టిబెటన్ల చైనా వ్యతిరేక చర్యలను ఇండియా ప్రోత్సహిస్తున్నదని చైనా చేసిన ఆరోపణను భారత ప్రభుత్వం నేడు తిరస్కరించింది.

దలైలామా కార్యకలాపాలనుభారతదేశం ప్రోత్సహించి, మద్దతు ఇస్తున్నదని, ఇది చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడమేనని పేర్కొంటూ చైనా, ఇండియాకు విరసన తెలిపింది.

టిబెట్‌కు సంబంధించి భారతదేశం పైఖరి సుస్పష్టమేనని, భారతదేశంలోని కొందరీకులు ఏ ఇతర దేశాలకు వ్యతిరేకంగా విద్రోహించిన కార్యకలాపాలకు మద్దతు ఇచ్చే సమస్య లేదని ఢిల్లీలోని అధికార వర్గాలు నేడు పేర్కొన్నాయి.

ఈ నెల నాలుగవ తేదీన న్యూఢిల్లీలోని చైనా తాత్కాలిక చార్జిడి అఫైర్స్ విదేశాంగ శాఖను కలుసుకుని, దలైలామా భారత ప్రభుత్వ నాయకులతో సమావేశం పట్ల నిరసన తెలిపారు. ఈ విషయం పీకింగ్‌లోని భారత రాయబారికి కూడా తెలుపడం జరిగింది.

ఈ నిరసనను చైనా విదేశాంగ శాఖలోని ఆసియా విభాగం అధిపతి, భారత రాయబారి శ్రీ కె. ఆర్. నారాయణ్‌కు తెలిపారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంలతో దలైలామా ఇటీవల సమావేశం అవడాన్ని అధికార చైనా వార్తా సంస్థ ఉటంకించింది.

కాంతీకులను కలుసుకునే నిమిత్తం దలైలామా దక్షిణాదికి వెళుతూ ఇక్కడ ప్రధాని ప్రభుత్వంలో సమావేశమయ్యారని ఢిల్లీలోని అధికార వర్గాలు తెలిపాయి.

"టిబెటన్ల చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఇండియా పిల్లలు ఇస్తున్నదనే ఆరోపణను మేం లంగీకరించము. ఈ విషయం చైనాకు స్పష్టం చేయడం జరిగింది" అని ఈ వర్గాలు చెప్పాయి.

చైనాలో సంబంధాలు మెరుగుపరచుకొనడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని విదేశాంగశాఖ మంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయి నిన్నటి పార్లమెంట్‌లో అన్నారు.

భారతదేశం ప్రకటన వెలువడిన 24 గంటలలోనే, చైనా నిరసనను పేర్కొంటూ పీకింగ్‌నుంచి ప్రకటన రావడం ఇక్కడి పరిశీలకులను ఆశ్చర్యం కల్గించింది.

పెట్రోల్ పరిశ్రమలో ఇండో-సోవియెట్ సమష్టి కృషి

—కేంద్రమంత్రి శ్రీ బహుగుణ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6— భారత పెట్రోలు పరిశ్రమను అభివృద్ధి పరచడంలో భారత, సోవియెట్ దేశాలు సమష్టి కృషి కొనసాగిస్తాయి.

సోవియెట్ సహకారంతో మదురలో నిర్మిస్తున్న దేశంలో రెండో మిక్కిలి పెద్దదైన పెట్రోలు శుద్ధి కర్మాగారంలో సహా పెట్రోలు డ్రిల్లింగ్‌సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన సంస్థను, రిజర్వాయర్లను గురించి అధ్యయన సంస్థను నెలకొల్పడంలోకూడా ఇండియాకు సోవియెట్ సహకారం లభిస్తుంది.

ఇండియా 30వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "సోవియెట్ ల్యాండ్" పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ పై విషయాలు తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో పెట్రోలు వెలికి తీయడానికి అనుసరించవలసిన వ్యూహం విషయంలోను, మారసాయనిక శాస్త్రీయ యనాలు, పెట్రోలుబావుల అవ్వకానికి ఉపయోగించవలసిన పరికరాల విషయంలోను కూడా సోవియెట్ నిపుణుల సహకారాన్ని ఇండియా కోరింది అని ఆయన అన్నారు.

ఇండియాలోని వివిధ మండలాలను గురించి భారత, సోవియెట్ సంయుక్త బృందం చేసిన అంచనాల ప్రకారం తీర ప్రాంతాలలోని నాలుగు బావులతోసహా మొత్తం 31 పెట్రోలు బావులను దేశంలోని వివిధ ప్రాంతాలలో కనుగొన్నారు. వీటిలో 17 బావుల త్రవ్వకం అప్పుడే పూర్తయిందని ఆయన అన్నారు. త్రిపుర పెద్ద పెట్రోలు మండలంగా రూపొందగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పెట్రోలు పరిశ్రమను అభివృద్ధి పరచడంలో ఇండియా తొలుత సాగించిన కృషిని గురించి శ్రీ బహుగుణ పేర్కొంటూ, ఈ విషయంలో ఇండియాకు సహకరించడంలో ప్రతి దేశం విముఖత చూపిన సమయంలో, సోవియెట్ యూనియన్ సహకారాన్ని అందజేసిందన్నారు. పెట్రోలు సహజ వాయువులు కమిషన్ లోతుగా పెట్రోలు డ్రిల్లింగు ఉపయోగిస్తున్న 65 రిగ్గులలో 45 సోవియెట్ యూనియన్ నుంచి దిగుమతి చేసుకున్నవే నని ఆయన అన్నారు. కమిషన్‌లో ఇప్పటికి 11 మంది రిజర్వ్ నిపుణులు ఉన్నారని మంత్రి తెలియజేశారు.

మహబూబ్‌నగర్‌లో "షాపింగ్ కాంప్లెక్సు"

మునిసిపల్ శాఖ డైరెక్టరుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, ఆగస్టు 7— స్థానికంగా 1.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన "షాపింగ్ కాంప్లెక్సు"కు మునిసిపల్ శాఖ డైరెక్టరు శ్రీ కె. ఎం. అహమ్మద్ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ టి. గోపాలరావు అధ్యక్షత వహిస్తూ, అధికారులకు కూడా గృహవసతి అవసరమని అన్నారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు స్వాగతం చెబుతూ, దుకాణాలు నిర్మాణంవల్ల సాలీనా 50 వేల రూపాయల మునిసిపాలిటీకి ఆదాయం రాగలదని అన్నారు.

మునిసిపల్ ఇంజనీర

మధ్యప్రాచ్యంలో వాన్స్ దౌత్యయాత్ర విఫలమైన సూచన

అమాన్, ఆగస్టు 7—మధ్యప్రాచ్యంలో దౌత్యయాత్ర జరుపుతున్న అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్‌కు జోర్డాన్‌లో ప్రాతికూల్యం ఎదురైనది.

జినీవాలో శాంతిచర్చలు ప్రారంభం కావడానికి ముందు, జోర్డాన్ నదిపశ్చిమ తీరంలో ఆక్రమిత ప్రాంతం నుంచి ఉపసంహరణకు ఇజ్రాయెల్ సంసిద్ధతను ప్రదర్శించాలని జోర్డాన్ రాజు హుస్సేన్, వాన్స్‌కు స్పష్టం చేశారు.

వచ్చే నెలలో అమెరికాలో తాము ఏర్పాటు చేయాలని తలపెట్టిన ఇజ్రాయెల్-అరబ్ విదేశాంగ మంత్రుల చర్చలు జరగబోవని ఇక్కడ హుస్సేన్‌తో సమావేశానంతరం వాన్స్ ప్రకటించారు.

పరిష్కారానికి అవరోధంగా వున్న ప్రధాన సమస్యలపై అరబ్-ఇజ్రాయెల్ భిన్నాభిప్రాయాలలో ఎలాంటి మార్పు రాలేదని వాన్స్ పేర్కొన్నారు.

జినీవా శాంతి చర్చలు 1977 సంవత్సరాంతంలోగా సార్థవంతమగలవని అమెరికా ఇప్పటికీ విశ్వసిస్తున్నదని వాన్స్ అన్నారు.

సంజయ్ గాంధికి కోర్టు నుంచి మరొక మినహాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 7— సంజయ్ గాంధి మొన్న ఢిల్లీ హైకోర్టు నుంచి ఒక రక్షణ పొందాడు. దాని ప్రకారం ఆయన పాలిహిస్సే కేసులో ఆగస్టు ఎనిమిదవ తేదీన వెకేషన్ జడ్జి శ్రీ ఓ. ఎన్. వోహ్రా ముందు హాజరుకాకుండా వుండడానికి అవకాశం దొరికింది.

ఈ కేసులో తనపై తీసికొనే చర్యలను రద్దుచేయాలని కోరుతూ సంజయ్‌దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను కూడా జస్టిస్ శ్రీ యోగేశ్వర్ దయాళ్ విచారణకు స్వీకరించారు.

ఈ కేసులో తీర్పు వచ్చే వరకు చర్యలను ఎందుకు నిలుపుదల చేయరాదో సంజాయిషీ తెలపాలని కోరుతూ ప్రభుత్వానికి నోటీసు పంపాలని కూడా కోర్టు ఆదేశించింది.

సంజయ్‌కి మరొక ముద్దాయి అయిన ప్రొఫెసర్ ఆర్.సి. సింగ్‌కు జులై 14వ తేదీన సమన్‌లు జారీ అయినాయి. జడ్జి ముందు హాజరుకావాలని వారిని ఆదేశించారు. ఆగస్టు ఎనిమిదవ తేదీన కోర్టు ముందు హాజరై, హామీ పత్రాలను దాఖలు చేయాలని కూడా జడ్జి తన ఉత్తరువులో ఆదేశించారు.

ఈ కేసులో సంజయ్ గాంధి ఇదివరకే యాంటిసిపేటరీ బెయిల్‌నుపొందాడు.

వియత్నామ్ — కంబోడియా సరిహద్దులో పోరాటం

కౌలాలంపూర్, ఆగస్టు 7—వియత్నామ్, కంబోడియా సరిహద్దు దళాలు తమ సరిహద్దులో తీవ్రంగా పోరాడుకుంటున్నట్టు థాయ్‌లాండ్ ప్రధాని నేడు చెప్పారు. ఇరువైపులనుంచి విమానాల ద్వారా బాంబులు వేస్తున్నట్టు ఆయన తెలిపారు.

లావోస్, కంబోడియా సరిహద్దులో కూడా పోరాటం కొనసాగుతున్నట్టుఆయన చెప్పారు.

కేరళలోని వైనాడ్ పర్వత ప్రాంతంలో వున్న ట్రికాయ్‌పట్టా అనే గ్రామంలో రెండు ముఠాల మధ్య కొట్లాట జరగగా ముగ్గురు మరణించినట్టు కోజికోడ్ వార్త.



మంచిర్యాలవద్ద గోదావరినదిపై వంతెన నిర్మాణానికి 210 లక్షలు మంజూరు

—మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7—మంచిర్యాల వద్ద గోదావరిపై వంతెన నిర్మాణానికి 210 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు రాష్ట్ర రోడ్లు, రహదారులు, భవనాల శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు తెలిపారు.

ఈ వంతెన కొత్తగూడెం, రామగుండం బొగ్గుగనుల ప్రాంతాన్ని కలిపేరహదారిపై వుంటుంది. ఈ రహదారి నిర్మాణానికి అయిదునుంచి అయిదున్నర కోట్లవరకు వ్యయం కాగలదు. ఈ రహదారి నిర్మాణానికి కూడా 259 లక్షల రూపాయలు మంజూరు చేశారు. బొగ్గు సెస్సు ద్వారా వచ్చే నిధులతో ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేస్తారు.

తడ, ఇచ్చాపురం సముద్రతీర రహదారి ప్రాజెక్టు నివేదిక 15 రోజులలో కేంద్రానికి పంపనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ నివేదికను వరంగల్ రీజియనల్ ఇంజనీరింగ్ కళాశాల రూపొందించింది. 960 కిలో మీటర్ల నిడివికల ఈరహదారి నిర్మాణానికి 100 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా.

కేంద్ర సహాయం లేకుండా ఈ రోడ్డు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టజాలదని, అందువల్ల కేంద్ర సహాయం కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

ఈ రోడ్ల నిర్మాణానికి ప్రపంచం బ్యాంకి సహాయం లభించే అవకాశం వున్నదేమో పరిశీలించగలమని అన్నారు.

సుళ్ళూరుపేట, అనకాపల్లి వద్ద జాతీయ రహదారిపై మళ్ళింపు రహదారి పథకాలు వున్నాయని, అనకాపల్లికి సంబంధించిన పథకాన్ని కేంద్రానికి పంపామని, సూళ్ళూరుపేట పథకం కూడా త్వరలో పంపగలమని, ఈ పథకాలు ఒక్కొక్కదానికి కోటి రూపాయలు వ్యయం కావచ్చునని ఆయన చెప్పారు.

రైతాంగంవద్ద వున్న ముక్కిపోయిన ధాన్యం

ప్రభుత్వానికి శాసనమండలి సభ్యుడు శ్రీ రోశయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7 — 1976 నవంబర్‌లో తుపాను తాకిడికి తడిసి ముక్కిపోయిన ధాన్యం ఇంకా గుంటూరు, కృష్ణా జిల్లాలలో రైతాంగం వద్దరమారమి 50 శాతం మార్కెట్ లేక వుండిపోయింది. ఈ ధాన్యం ఏమి కావాలో తెలియకున్నది. ప్రమాణాలను ఇంకా సడలించి ప్రభుత్వం ఖరీదు చేయుటకు నిరాకరించడంలో రైతాంగపు స్థితి అయోమయంగా తయారైంది. రైతాంగమునకు కేరళ, బెంగాల్ ప్రజలకు అమ్ముకొనుటకు అవకాశం కల్పించాలని శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో కోరారు.

ఏదో ఒక రకంగా ఈ విషయంలో కేంద్ర సహాయం లభ్యమౌతుందని రైతాంగం ఇంతకాలం ఆశిస్తూ వచ్చింది. ఆచార్య రంగా మొన్న రాజ్యసభలో ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ బర్నాలా త్రోసిపుచ్చారు. కనుక మిగిలివున్న ఏకైకమార్గం ఆంధ్ర రైతాంగం తమ ధాన్యమును కేరళ, బెంగాల్ వంటి తడుగు రాష్ట్రాలకు తీసుకొనివెళ్ళి విక్రయించుటకు అనుమతించడం అని ఆయన అన్నారు.

హరియానాలో వరదలవల్ల 50 కోట్ల రూపాయల ఆస్తి నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 7— సమగ్రమయిన వరద నిరోధక పథకాన్ని రూపొందించడానికై రాజస్థాన్, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఢిల్లీ లీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కి విజ్ఞప్తి చేశారు.

హర్యానాలో వరదలకు గురయిన ప్రాంతాలను శ్రీ రాజ్ నారాయణ్ నిన్న ఉదయం విమానంలో నుంచి పరిశీలించారు. ఈ వరదలవల్ల సంభవించిన నష్టంపై ఒక నివేదికను ఆయన ప్రధానికి సమర్పించారు.

శ్రీ రాజ్ నారాయణ్ అంచనాలప్రకారం వరదలవల్ల దాదాపు యాభై కోట్ల రూపాయల విలువైన పంట నష్టమైనట్టు, 15 లక్షల ఎకరాల పంటభూమి నీటిమునిగినట్టు తెలుస్తున్నది. 210 గ్రామాలు వరదనీటిలో మునిగిపోగా, పదిలక్షల మంది ప్రజలకు నిరాశ్రయం కలిగింది.

యూనివర్శిటీలో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణం ప్రతిపాదన

రాష్ట్ర యువ జనతా కన్వీనర్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7—ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విలాసవంతమైన ఫైవ్ స్టార్ హోటల్, బార్‌ను నిర్మించాలన్న పథకాన్ని "నగర వట్టణాభివృద్ధి సంస్థ" ఒక వారంలోగా విరమించకపోతే సత్యాగ్రహం చేయనున్నట్టు జనతా పార్టీ రాష్ట్ర యువజన శాఖ కన్వీనర్ శ్రీ ఎస్. ఇంద్రసేనరెడ్డి నిన్న ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ఎంతో ఉపయుక్తమైన ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంగణంలో దాదాపు ఎనిమిదెకరాల స్థలాన్ని "హుడా" కు అప్పజెప్పడం, వారు అక్కడ ఫైవ్ స్టార్ హోటల్, బార్, 70 ఎం.ఎం. థియేటర్‌ను నిర్మించేందుకు పథకాన్ని రూపొందించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. పవిత్రమైన విద్యాలయాల చెంతనే కేబరేట్ నృత్యాలను, పానశాలలను అనుమతించడం ఎంతవరకు సమంజసమవుతుందో అవగతం కావడంలేదని ఆయన అన్నారు.

ఈ ప్రదేశంలో యూనివర్శిటీ నాల్గవ తరగతి ఉద్యోగులకు, బలహీనవర్గాలకు తక్కువధరలో గృహనిర్మాణాన్ని చేపట్టేందుకు "హుడా" సమ్మతిస్తూ, ఒక వారంలోపల హామీ ఇవ్వకపోతే సత్యాగ్రహం తప్పదని శ్రీ ఇంద్రసేనరెడ్డి హెచ్చరించారు. గతంలోని యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు పాశ్చాత్య నాగరికత వొత్తిడులకు లోనై ఇటువంటి చర్యలకు అనుమతించిన వైఖరిని జనతా యువజన విభాగం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపారు.

నూనెల నిల్వలపై బ్యాంకి అప్పులు

రిజర్వు బ్యాంకి ఆదేశం

బొంబాయి, ఆగస్టు 7— శాకతైలాలు, నూనె విత్తనాల నిల్వలపై ఇచ్చిన ఋణాల మొత్తాలు గురించి వెంటనే పరిశీలన జరపవలసిందిగా షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంకులకు రిజర్వుబ్యాంకి సలహా ఇచ్చింది.

ఇచ్చిన అప్పులను తిరిగి మరింత త్వరగా వసూలు చేయడానికి తగు చర్యలు తీసుకోవడానికి ఇది దోహదం కాగలదని బ్యాంకి వివరించింది.

మార్కెట్ నుంచి నూనెల నిల్వలను నిరోధించడానికి బ్యాంకి నిధులను వినియోగించకుండా చూడడానికి ఇది అవసరమని కూడా బ్యాంకి స్పష్టం చేసింది.

సారాయి దుకాణాలలో ఉద్యోగార్హత వయసు

హైదరాబాద్, ఆగస్టు 7— సారాయి, కల్లు అమ్మే దుకాణాలలో 18 సంవత్సరాల లోపు వయసు కలిగినవారిని ఉద్యోగాలలోకి చేర్చుకోరాదు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ నిబంధనల (సారాయి, కల్లు లైసెన్సుల సాధారణ నిబంధనలు)లో ఈ నిబంధనను చేర్చారు.

రాష్ట్ర హైకోర్టులో గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లచే రిట్ పిటిషన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— గ్రామ పంచాయతీల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల స్థానంలో గ్రామీణాభివృద్ధి అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు రాజ్యాంగరీత్యా చెల్లదని సవాల్ చేస్తూ కృష్ణ, గుంటూరు జిల్లాలలో వి 23 గ్రామ పంచయతీల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మొన్న విచారణకు స్వీకరించింది.

ప్రాథమిక హక్కుల అమలుకు ప్రభుత్వోద్యోగులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేయడం ఇదే మొదటి పర్యాయం.

1973 లో రెండవ పర్యాయం ముల్కీ ఆందోళన జరిగిన తరువాత, 36వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా అటువంటి రిట్స్ జారీచేసే అధికారం హైకోర్టులకు పార్లమెంటు రద్దుచేసింది. పరిపాలనా సంబంధమైన ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది.

పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాది శ్రీ పి. ఎ. చౌదరి వాదిస్తూ, 32,42 రాజ్యాంగం సవరణలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనవని, ప్రభుత్వోద్యోగుల ప్రాథమిక హక్కులను, 16వ నిబంధనను తొలగించడానికి రాజ్యాంగాన్ని పార్లమెంటు సవరించ జాలదని వాదించారు.

రిట్‌పిటిషన్‌పై విచారణ స్వీకరిస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల తొలగింపుపై స్టే ఇచ్చింది.

రాష్ట్రాలలో సమర్థమైన ప్రభుత్వాలు: గవర్నరు అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— మనకు స్థిరమైన గట్టి కేంద్ర ప్రభుత్వం కావాలి గాని రాష్ట్రాల ప్రభుత్వాలు అసమర్థంగా మారే ఉట్టు మాత్రం వుండిరాదని గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ నిన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజ్యాంగపరంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, అనే సదస్సును నేడు గవర్నర్ ప్రారంభించారు. మాజీ అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ అధ్యక్షత వహించారు.

ఆత్యయిక పరిస్థితిలో ధైర్యస్థయిర్యాలు ప్రదర్శించిన న్యాయ నిపుణులు సదస్సులో పాల్గొన్నందుకు గవర్నరుసంతోషాన్ని వ్యక్తం చేస్తూ, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు చాలా క్లిష్టమైన సమస్యగా చెప్పారు. 1967లో వలె ఇటీవలి ఎన్నికలు కూడా ప్రాంతీయ పార్టీలు తలెత్తడానికి దోహదం చేశాయని. విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మొదలైన సమస్యలలో ప్రాంతీయత బాగా తలెత్తిందన్నారు. మనకుగల సమస్యలను పరిష్కరించడానికి రాజ్యాంగపరమైన భద్రత మాత్రమే చాలదని, రాజకీయ, ఆర్థిక అధికారంలో భాగం పంచుకొనే వీలుగా వికేంద్రీకరణ జరగాలన్నారు.

కేంద్రం, రాష్ట్రాల మధ్య న్యాయమైన, సమానమైన అధికార పంపిణీ జరగాలని కూడా ఆమె చెప్పారు.

భాషా సమస్య, ఉత్తరాది ఆధిపత్యం గురించి గవర్నరు ప్రస్తావిస్తూ, ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలను అనుసరించి హిమాచలప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్‌లు వుంటాయని, గుజరాత్, మహారాష్ట్ర కూడా వాటిని సమర్థిస్తాయన్నారు.

అందుకే హిందీ ఆధిపత్యం వహిస్తున్నదనే భావన దక్షిణాదిలో వున్నదంటూ, అఖిలభారత సర్వీసు ఉద్యోగుల విషయంలో అన్యాయం జరగవచ్చుననే భయం కలదన్నారు. ఏమైనా, ప్రజల సమ్మతిలేని ప్రభుత్వ విధానాలు నిలవవన్నారు.

సదస్సుకు అధ్యక్షతవహించిన శ్రీదఫ్తారీ ప్రసంగిస్తూ గవర్నరు పదవి అవసరమని, రాష్ట్రానికి హుందాతనాన్ని ఆపాదించిపెడుతుందని అన్నారు. బార్ అసోసియేషన్ పక్షాన గవర్నరుకు మొమెంటోను శ్రీ దఫ్తారీ సమర్పించారు.

తొలి చర్చా సమావేశానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ దివాన్ అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్. గ్రోవర్ మాట్లాడుతూ ఆత్యయికపరిస్థితికాలం పునరావృతం కాకుండా చూడాలన్నారు. కేంద్రం బలంగా వున్నంతకాలం గవర్నర్ ఏమీ చేయలేరని, లేకుండే రాజీనామా ఇవ్వడానికి గవర్నరు సిద్ధపడాలన్నారు.

న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ప్రసంగిస్తూ రాజ్యాంగం ఎలా వున్నా అమలుపరిచే వ్యక్తులు ముఖ్యమని, మానవత్వం లోపించినప్పుడు ఎలా వుంటుందో వివరించినప్పుడు హెచ్చరించారు. నదీజలాల వివాదంపట్ల "పిచ్చికుక్కల"వలె పోట్లాడుకోవడాన్ని ఆయన తీవ్రంగా నిరసిస్తూ, నదులను ఎందుకు జాతీయం చేయరో అర్థంకావడం లేదన్నారు.

శ్రీ పి.జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రాల అధికారాలను క్రమంగా కేంద్రం తీసుకోవడం మంచిది కాదన్నారు.

సొలిసిటర్ జనరల్ శ్రీ ఎస్. ఎన్. కాకర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో ఫెడరల్‌కంటె యూనిటరీ లక్షణాలే ఎక్కువన్నారు.

ఆహారధాన్యాల నిల్వకు శాస్త్రీయ పద్ధతిలో గ్రామీణ స్త్రీలకు శిక్షణ

—కేంద్రంచే రాష్ట్రానికి పథకం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— గృహ అవసరాలకు నిర్దేశించిన ఆహారధాన్యాలను నిల్వ చేసుకోవడంలో అవలంబించవలసిన శాస్త్రీయ పద్ధతులను గురించి గ్రామీణ స్త్రీలకు తెలియజేసే ఒక పథకాన్ని ధాన్య సేకరణ ఉద్యమంక్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసింది.

ప్రస్తుత సంవత్సరంలో 1.5 లక్షల రూపాయల ఖర్చుతో రైతు శిక్షణ కేంద్రాల ద్వారా 11 ప్రాంతాలలో ఈ పథకం నిర్వహింపబడుతుంది కరీంనగర్, గోవన్నపాలెం, సూర్యాపేట, నంద్యాల, రాజేంద్రనగర్, బాపట్ల, వరంగల్, వనపర్తి, అనకాపల్లి, అనంతపురం, శ్రీకాళహస్తిలలోని రైతు శిక్షణ కేంద్రాల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుంది.

ఇక్కడి "ధాన్య రక్షణ ఉద్యమం" ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. వి. జోషీ నిన్న విలేకరుల సమావేశంలో ఈ విషయాలు తెలియజేశారు.

ఇంటి వాడకానికి నిర్దేశించిన ధాన్యాన్ని భద్రపరచడంలో గృహిణి ప్రధాన పాత్ర వహిస్తున్నందున, ఇందులో వారికి శిక్షణ యిచ్చి, ధాన్యం వృథాకాకుండా శాస్త్రీయ పద్ధతులను గురించి వారికి తెలియజేయడం ఈ పథకం ముఖ్యోద్దేశమని ఆయన చెప్పారు. రైతు శిక్షణ కేంద్రాలలోని సిబ్బంది శాస్త్రీయ పద్ధతిలో ధాన్యం నిల్వలను గురించి తెలిసికొనేందుకు కూడా ఈ పథకం దోహదపడుతుంది.

సంవత్సరంలో కనీసం పది గ్రామాలలోని మహిళలకు "శాస్త్రీయ పద్ధతిలో ధాన్యం" నిల్వను గురించి తెలియజేయవలసి వుంటుందని ఆయన చెప్పారు. మహిళా డిమాన్‌స్ట్రేషన్లు ప్రధానంగా మహిళా మండలుల ద్వారా పని చేస్తుంటారని, వాటిలోని అధ్యక్షులు, కార్యదర్శులు కూడా ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత తీసుకున్న తర్వాత డిమాన్‌స్ట్రేషన్‌ను వేరొక కేంద్రానికి పంపడం జరుగుతుందని ఆయన వివరించారు.

శాస్త్రీయ పద్ధతిలో ధాన్యం నిల్వకు ఉపకరించే రసాయనాలను కూడా ఈ మహిళా డిమాన్‌స్ట్రేషన్ల ద్వారా ఉచితంగా సరఫరా చేస్తారని, ఒక్కొక్క కేంద్ర నిర్వహణకు 15 వేల రూపాయలు ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

ఎలుకలను నిర్మూలించి, ధాన్యాన్ని కాపాడడానికి అవలంబిస్తున్న పద్ధతులను, ధాన్యం నిల్వకు ఆటంకంగా రూపొందించిన నిమెంటు రేకు గాడెలను గురించి శ్రీ జోషీ వివరించారు.

ప్రకాశంజిల్లా మాజీ వైద్యశాఖాధికారికి రెండేళ్ళు కఠిన శిక్ష

లంచం తీసుకున్న కారణంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— ఖదీర్ సందర్భంగా ఒకనమ్మునుంచి 400 రూపాయల లంచాన్ని స్వీకరిస్తున్న ప్రకాశం జిల్లా మాజీ వైద్య శాఖాధికారి డాక్టర్ బి. సరస్వతిని అవినీతి నిరోధక శాఖాధికారులు పట్టుకున్నారు.

ఈ కేసులో హైదరాబాద్ ఎస్.పి ఐ. కేసుల స్పెషల్ జడ్జి శ్రీ వి. రామకృష్ణారెడ్డి ఆమెకు ఐ.పి.సి. 161 సెక్షన్ క్రింద ఒక సంవత్సరం కారాగారశిక్ష, అవినీతి నిరోధకచట్టంక్రింద మరొక సంవత్సరం కఠిన శిక్ష విధించారు.

ఆమెకు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరి రెండు నెలలు కారాగార శిక్ష అనుభవించవలసి వుంటుంది. పైన పేర్కొన్న రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించవలయును. అవినీతి నిరోధక శాఖ న్యాయసలహాదారు శ్రీ ఎమ్.వి. శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

రు. 6000-00 విలువగల బహుమతులు గెలవండి: ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు నమూనా మొత్తం : 38

2	17	14	5
12	7	8	11
9	40	13	6
15	4	3	16

మొదటి బహుమతి : వాచీలు, కెమెరాలు, టేప్‌రికార్డర్, రికార్డ్‌ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ లలో ఏదో ఒక బహుమతి, కన్సోలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లు సగందరపై. ఇతర వాటితో వేరుగా వున్న సొల్యూషన్‌కు మొదటిబహుమతి, అదే విధంగా వున్నవాటికి కన్సోలేషను బహుమతి వుండును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానము భాయమైనది మరియు చట్ట బద్ధమైనది. ముగింపు తేదీ: 22-8-77. నమూనాల్లో చూపబడిన విధంగా తెల్లకాగితంపై వదహారు ఖాళీ గడులను తయారు చేసి 8 (మూడు) నుండి 18 (పద్దెనిమిది) వరకు గల అంకెలను ఒకసారి ఉపయోగించి నిలువుగా అడ్డంగా, అయి మూలగా ఎటు కూడినా మొత్తం 42 (నలభైరెండు) వచ్చునట్లు అమర్చాలి. గెలుపొందిన వారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగు ఖర్చులు మొదలగునవి చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లేఖలో నీయబడిన విధముగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్ట మొదటగా చేరిన ఎంట్రీకి నగదు రు. 101/-స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

HEMA AGENCIES (AJ)
10402, Bagichi, Allauddin, New Delhi-55

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నం వద్ద సియఫ్స్ కొరకు ఫెన్సింగ్, గేట్లు, సరిహద్దు స్తంభములు మొదలగునవి ఏర్పాటుచేయు పనికొరకు టెండర్లు జారీచేయుటకు పరియగు తరగతి కంట్రాక్టర్ల నుండి గేరిసన్ ఇంజనీరు (ప్రాజెక్ట్స్) ఆర్ అండ్ డి విశాఖపట్నం-5 వారిచే ది. 20-8-77 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. షుమారు విలువ రు. 1.13 లక్షలు.

వివరములకు ది 17-8-77 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

Davp 683(494)77

వర్గీకృత ప్రకటనలు

పేరు మార్పు

నా పేరు లోగడ రాయప్రోలు లక్ష్మీ నరసింహం అని వ్యవహరించబడుతున్నది. నేను భాస్కరిణీ జోగయ్యగారి పెంపకమునకు వెళ్ళినందున ఇకనుండి భాస్కరిణీ లక్ష్మీనరశింహారావు S/O జోగయ్యగా వ్యవహరించబడును. కావున సమస్త బంధు మిత్రులకు ఈ ప్రకటన ద్వారా తెలియబరచుకొనుచున్నాను.

ఇట్లు
భాస్కరిణీ లక్ష్మీ నరశింహారావు
చిర్రాయి
తిరువూరు తాలుకా

టెండరు నోటీసు

ROC. NO.22/77 Dt 4-8-77

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా కోపల్లె గ్రామపంచాయతీకి 1977-78 సం॥రం॥ నకు యీ దిగువ షెడ్యూలులో తెలిపిన సామాన్లు సప్లయి చేయుటకు యీ పంచాయతీ సర్పంచ్ గారిచే గాని లేదా వారిచే అర్హత పొందిన వారిచే గాని ది. 25-8-77 సాయంత్రం గం. 4-00 ల వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును, అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు హాజరైన టెండరు దారుల సమక్షమున టెండర్లు తెరువబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.

ఇతర వివరములు ఆఫీసుపని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

సామాను వివరము	చెల్లించవలసిన డిపాజిట్లు
1) స్టేషనరీ సామాన్లు	రూ. 25/-
2) 4½ వాట్స్ స్ట్రాలైపు బల్బులు మరియు 4" ట్యూబ్‌లు	30/-
3) పబ్లిక్ టాపులు మరియు మోటారు పంపు వగైరా విడిభాగములు	25/-
4) బ్లీచింగు మరియు ఏలమ్	50/-

డి. బాపిరాజు
సర్పంచ్

టెండరు నోటీసు

అమర్తలూరు గ్రామపంచాయతి

గుంటూరుజిల్లా అమర్తలూరు గ్రామపంచాయతి ఏరియాలోని వివిధములైన వార్డులలో రోడ్లు వేయుట మరియు P.W.S. స్కీము ఓవర్‌హెడ్ టాంకుకు రంగువేయుటకుగాను సీలు వేసిన టెండర్లు ది./19-8-1977వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు గ్రామపంచాయతి కార్యాలయం వద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలిసికొనవచ్చును.

1. వివరము : అమర్తలూరు గ్రామపంచాయతి ఏరియాలోని వివిధములైన వార్డులలో రోడ్లు వేయుట.
ఎస్టిమేట్ విలువ మొత్తము: రు. 16350/-
ధరావతు: రు. 100/- రు. 5/-
2. P.W.S. స్కీము ఓవర్ హెడ్ టాంకు రంగు వేయుట.
ఎస్టిమేట్ విలువ మొత్తము : రు. 800/-

(సం) పి. పుల్లయ్య, బి.ఎ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము పంచాయతీరాజ్: కడప.

డిస్ట్రిక్టు డెవలప్‌మెంటు అథారిటి తరపున.

స్వల్పవ్యవధి టెండరు నోటీసు.

రిఫరెన్సు. నెం. హెచ్ డి.19/77-78. తేదీ 30-7-77.

ఈ క్రింద కనబరచిన పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంచాయతీరాజ్, కడపవారిచే 18-8-77 సాయంకాలము 3-00 గంటల వరకు గైకొనబడును. అదేరోజున సాయంకాలము 3-30 గంటలకు టెండరుదారుల ఎదుట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే లేదా వారి ఆజ్ఞ పొందినవారిచే తెరువబడును. టెండరుదారుడు జిల్లాపరిషత్ రిజిష్టరు కంట్రాక్టరు అర్హత గలిగి యుండవలెను.

టెండరు షెడ్యూలుకు దరఖాస్తులు 5-8-77 నుండి 16-8-77 వరకు ఆఫీసు పని చేయు వేళలో గైకొనబడును. షెడ్యూలు 17-8-77 వ తేదీ ఇవ్వబడును. షెడ్యూలు ఖరీదు జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకు మరియు సేల్సు టాక్సు ప్రకారము కడప జిల్లాలోని ఏ స్టేట్ బ్యాంకి లేదా సబ్ ట్రేజరీలోనైనా చెల్లించి చలానా రూపములో దరఖాస్తులకు జతపరచవలెను. ఇన్‌కంటాక్సు సర్టిఫికేట్టు ప్రతి టెండరు టెండరు షెడ్యూల్డుకు జతపరచవలెను. బ్యాంకి డ్రాఫ్టులు డిపాజిట్ అట్ కాల్స్, నేషనల్ సేవింగ్స్ బాండ్లు మొదలగునవి తీసుకొనబడును.

క్ర సం	పని పేరు	నెం. ఆఫ్ కాల్స్	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్సు టాక్సు	మొదటి డిపాజిట్టు	కాలపరిమితి	కంట్రాక్టు రకము
1	2	3	4	5	6	7	8
1.	విత్తనములు నిలువ చేయు భవన నిర్మాణము కమలాపురం	3	10-00	0-40	1250-00	6 నెలలు	యల్.యస్
2.	యస్. ఉప్పలపాడు గ్రామంలో వ్యవసాయిక క్షేత్రమున వాచ్‌మెన్‌తో కూ

జిల్లాకేంద్రాలలో ఆర్.టి.సి. రిటైరింగ్ రూమ్‌ల నిర్మాణం

గిద్దలూరులో మంత్రి శ్రీ హనుమయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 7— బస్‌ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని జిల్లా ముఖ్యపట్టణాలలోను ఆర్.టి.సి. రిటైరింగ్ రూమ్‌లను నిర్మించనున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య నిన్న గిద్దలూరులో ఆరులక్షల ఖర్చుతో నిర్మించిన ఆర్.టి.సి. బస్‌స్టేషన్ భవనాల సముదాయానికి ప్రారంభోత్సవంచేస్తూ తెలియచేశారు.

ఈ (వసతి) సౌకర్యాలను తాలూకా కేంద్రాలకుకూడా విస్తరింపచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాయలసీమ ప్రాంతంలోని ఆర్.టి.సి. కార్మికులపై వస్తున్న ఫిర్యాదుల గురించి మంత్రి శ్రీ హనుమయ్య ప్రస్తావించి సేవా కష్టపడి దృక్పథంతో పని చేయవలసిందని కార్మికులకు హితవు చెప్పారు. ఇక్కడి ప్రస్తుత బస్‌స్టేషన్‌కు ఆనుకొనివున్న మరి 7 ఎకరాలస్థలాన్ని సేకరించి దానిలో ఆధునిక సౌకర్యాలతో బస్‌డిపోను నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బస్ రూట్ల జాతీయకరణ కార్యక్రమం అమలు పూర్తి అయ్యే నాటికి ఆర్.టి.సి.లోని కార్మికుల సంఖ్య 48 వేల నుంచి 80 వేలకు పెరగగలదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉజ్వల నాయకత్వం క్రింద రాష్ట్రం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు.

అంతేకాక దుర్బల వర్గాలకు ఇళ్లపేరిక సౌకర్యాల ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

మార్కాపురంలో ఆర్.టి.సి. బస్‌స్టేషన్‌ల భవనాల సముదాయ నిర్మాణానికి ఉద్దేశించిన స్థలాన్ని మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య తనిఖీ చేశారు.

మార్కాపురం—విజయవాడమధ్య పగటిపూట ప్రయాణించే ఒక బస్సును ఏర్పాటు చేయాలని మార్కాపురం పౌరులు మంత్రిని కోరారు.

సభలో రాష్ట్ర ఆర్థిక సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ ఆర్.టి.సి. నిర్వహణ వ్యవహారాలపై దాక్యుమెంటరీ ఫిలిమ్‌లను నిర్మించి వాటిని బస్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆర్.టి.సి. అధికారులకు సలహా ఇచ్చారు.

మామిడి బజారు ప్రారంభించడానికి బస్ స్టేషన్‌లో ఒకగదిని ప్రత్యేకించాలని, అన్ని రూట్లలో బస్సులు నడపాలని బస్ ప్రయాణీకులు తమ స్వస్థలాలకు చేరడానికి ఒక పైలుకు మించి నడుపకుండా వుండేటట్టు చూడాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమానికి ఆర్.టి.సి. చైర్మన్ శ్రీ పి. నరసింగరావు అధ్యక్షత హనురావు తమ ప్రకటనలో తెలిపారు.



విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంవారు ఇండియా స్టీమ్‌షిప్ కంపెనీవారికి నిర్మించిన "ఇండియన్ గ్లోరీ" అనే బహుళార్థసాధక నౌకకు కేంద్ర నౌకా, రవాణా శాఖ కార్యదర్శి శ్రీ ఎం. రామకృష్ణయ్య సతీమణి శ్రీమతి సరళాదేవి జల ప్రవేశ మహోత్సవం ఆగస్టు 8 న జరిపారు. ఈ నౌకా నిర్మాణ కేంద్రం నిర్మించిన నౌకలలో ఇది 76వ నౌక.

నిజామాబాద్ తాలూకాలోని దుర్బలవర్గాలకు 218 ఇళ్ళ స్థలాల పట్టాలు

జిల్లా కలెక్టరుచే పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 7— నిజామాబాదు జిల్లాలో పది, పన్నెండు గ్రామాలు మినహా మిగతా అన్ని గ్రామాలలోని దుర్బలవర్గాలవారికి ఇళ్ళస్థలాల పట్టాలను పంపిణీచేసినట్టు జిల్లాకలెక్టరు శ్రీ టి. వి. ఆనందకుమార్ మక్లూరు గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతూ తెలిపారు.

సభలో ఆయన నిజామాబాద్ తాలూకాలోని మక్లూరు, ముల్లంగి, గొట్టిముక్కుల గ్రామాలకు చెందిన దుర్బలవర్గాల వారికి 218ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీచేశారు. జిల్లాలోని మిగిలిన 10, 12 గ్రామాలలోని బలహీన వర్గాలవారికి రెండు, మూడు నెలలో నివేశన స్థలాల పట్టాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టరు చెప్పారు. సభలో శ్రీ ఎం. నారాయణరెడ్డి (ఎం.ఎల్.ఎ) కూడా మాట్లాడారు.

తొలుత మక్లూరు గ్రామ సర్పంచ్ శ్రీ ఎన్. ఎల్. నారాయణ సభికులకు స్వాగతం చెప్పారు.

కార్మికులు, ఉద్యోగుల ఊరేగింపు

స్థానిక సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఇక్కడి వివిధ ఎస్టాబ్లిష్‌మెంట్లు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు కలెక్టరేట్ వరకు ఊరేగింపు జరిపారు.

ఈ ప్రదర్శనకు సర్వశ్రీ ఎస్. ఎస్. బిగాయత్, నందరీనాథ్‌గో. జి.జి. వెంకటరెడ్డి, కె. వెంకటేశ్వర్లు, వేమూరి బాలయ్య (ట్రేడ్‌యూనియన్ నాయకులు) నాయకత్వం వహించారు. తరువాత వారు కలెక్టరును కలుసుకొని సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఉద్యోగులకు 8.33 శాతం బోనస్ ఇచ్చేటట్టు చూడాలని కోరారు.

మెమొరాండంలో తెలిపిన కోర్కెను వెంటనే ప్రభుత్వానికి తెలియచేస్తానని జిల్లా కలెక్టరు తనను కలుసుకున్న ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

సంతాప సమావేశం

స్థానిక అర్యసమాజ్ మందిర్‌లో శ్రీ మన్సారాయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ ఆర్యసమాజ నాయకుడు దాత శ్రీ బి. శంబల్ దయాళ్‌గుప్త మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సమావేశంలో సర్వశ్రీ కె. వి. గంగాధర్, ఎం. గంగారామ్, శ్యామ్‌సుందర్ జాజు, లోకేష్‌మల్లూరి తదితరులు బి. శంబల్‌దయాళ్ గుప్తా సేవలు గురించి ప్రస్తావించి ఆయనకు జోహార్లు అర్పించారు.

కొత్తగూడెం ఐ.టి.ఐ. లోని 152 సీట్లకు 2,044 దరఖాస్తులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 7— స్థానిక ఐ.టి.ఐ. లో 152 సీట్లు వుండగా, వాటికి 2,044 దరఖాస్తులు వచ్చినట్టు ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ ఔజర్‌హుస్సేన్ వెల్లడించారు

వివిధ శాఖలలోగల సీట్ల వివరాలను తెలియజేస్తూ, ఫిట్టర్ సీట్లు 48 కాగా 654 దరఖాస్తులు, ఎలెక్ట్రీషియన్ సీట్లు 16 వుండగా 315 దరఖాస్తులు: బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ సీట్లు 16 కాగా 150 దరఖాస్తులు, రేడియో, టి.వి. సెట్లు సీట్లు 16 కాగా 85 దరఖాస్తులు, మెకానికల్ సీట్లు 16 కు 100 దరఖాస్తులు, 24 వెల్డర్ సీట్లకు 425 దరఖాస్తులు. మౌల్డింగ్‌సీట్లు 16 కాగా 335 దరఖాస్తులు అందినట్టు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

అపహరించిన సొమ్ము స్వాధీనం: దొంగ అరెస్టు

గత కొన్ని రోజులుగా అనేక రకాల దొంగతనాలు చేస్తూ ప్రజలలో భయానక స్థితిని నెలకొల్పిన మామిడిశెట్టి రామచంద్రరావు (16) ఏకుల వెంకటేశ్వర్లు, దాసరి నారయ్య (14) లను సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. మాధవరావు నాయకత్వాన పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎన్. యుగంధర్, శ్రీ జి.రామరెడ్డి అరెస్టుచేసి, అపహరించిన (స్టీలుపాత్రలు, వస్త్రాలు, బంగారం) స్వాధీనం చేసుకున్నారు.

గోదావరి ఖనిలో గని కార్మికుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గోదావరిఖని, ఆగస్టు 7— బొగ్గు స్క్రీనింగ్ ప్లాంట్‌కు చెందిన నాలుగు వందలమంది కార్మికులు, గోదావరి ఖనిలోని మూడు బొగ్గు గనులలోని సుమారు మూడువేలమంది కార్మికులు గనిలోని సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్ల అవకాశాలు కల్పించాలని కోరుతూ ఈ నెల రెండవ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

ఆలేరు ఉపాధ్యాయుల ధర్నా

ఆలేరు, ఆగస్టు 7—ఆలేరు పంచాయతి సమితి ఉపాధ్యాయులు రాష్ట్రఉపాధ్యాయుల యూనియన్ తీర్మానానుసారం సమితి కార్యాలయం ఎదుట "ధర్నా" జరిపారు.

ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, బకాయిలు చెల్లించాలని వారు కోరారు.

మెట్ట ప్రాంతాలలో వర్షాభావం వల్ల పంటలకు దెబ్బ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 7— మెట్ట ప్రాంతాలలో వర్షాభావంవల్ల పైరులు దెబ్బతింటున్నాయి. చెరువులలో నీరు చేరకపోవటం వేయడంకూడా కష్టమవుతున్నట్టు మెట్ట ప్రాంతాలనుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి.

జూన్ నెలాఖరులో కురిసిన వర్షాలకు వేసిన వేరుశనగ, పెసరవంటి మెట్టపైర్లు చక్కగా మొలిచాయని, పెరిగే దశలో వర్షాలు లేకపోవడంవల్ల పైర్లు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు.

కృష్ణాజిల్లాలోని నూజివీడు, తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ సమితి ప్రాంతాలలో వర్షాభావంవల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైంది.

జనతా పార్టీ నాయకుడు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు నేడు ఒక ప్రకటనలో పండుటెల్చబడ్డన్న నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల రైతులకు కొడ్వదేందుకు సాగర్ నీరు వదలి చెరువులు నిండేట్టు చూడాలని, బ్యాంకులద్వారా, సహకారసంఘాల ద్వారా ఋణ సదుపాయం కల్పించాలని, శిస్తు మినహాయింపు ఆపివేయాలని విజ్ఞప్తిచేశారు.

కాయధాన్యాలు, పొగాకు పండలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వేలాది రూపాయలు నారుమళ్ళపై వెచ్చించిన రైతులు నిస్సహాయస్థితిలో వున్నారని శ్రీ కృష్ణమోహనరావు తమ ప్రకటనలో తెలిపారు.

వరంగల్లు జిలాలో గ్రామాభివృద్ధి అధికారులపై దౌర్జన్యాలు

శ్రీ ఎం. అనంతరాములు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, ఆగస్టు 7— రాష్ట్ర గ్రామాభివృద్ధి అధికారుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వరంగల్లు జిల్లా వరకాల పంచాయతీలో పని చేస్తున్న ఒక గ్రామాభివృద్ధి అధికారిని అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ రైతుల సమక్షంలో అమానుషంగా కొట్టినట్టు తెలియచేశారు. అతను ఎరువులు ఋణాలు పంపిణీ చేస్తుండగా ఈ సంఘటన జరిగినట్టు ఆయన చెప్పారు. ఇదేమాదిరి సంఘటన ఘనాపురంలో జరిగిందని అక్కడి గ్రామ అభివృద్ధి అధికారిని ఒక సంఘ విద్రోహి కొట్టినట్టు శ్రీ అనంతరాములు తెలిపారు.

ఈ రెండు సంఘటనలవల్ల వరంగల్లు జిల్లాలోని గ్రామాభివృద్ధి అధికారులు మానసిక వ్యధకు లోనవుతున్నారన్నారు.

నేరస్తులపై వెంటనే చర్యలు గైకొనకపోతే ఆ జిల్లాలోని గ్రామాభివృద్ధి అధికారులు ఆందోళన ప్రారంభించే పరిస్థితి ఏర్పడగలదన్న భీతిని శ్రీ అనంతరాములు వ్యక్తం చేశారు.

ఈ సంఘటనలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని వరంగల్లు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటున్న గ్రామాభివృద్ధి అధికారులకు వెంటనే జీతాల చెల్లింపుకు చర్యలు గైకొనాలని ఆదేశిస్తూ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేయాలని శ్రీ అనంతరాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజల అవసరాలకు తగిన విధంగాలేని ప్రభుత్వ విధానాలు

హైదరాబాద్‌నదస్సులో డాక్టర్ హరినారాయణ్ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7 — ప్రజల అవసరాలకు, వారి వృత్తులకు మధ్య అఘాతాన్ని కల్పిస్తున్న రాజకీయ నాయకులను, వారి విధానాలను జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ హరి నారాయణ్ తీవ్రంగా విమర్శించారు.

దేశ జనాభాలోని 80 శాతం అవసరాలైన ఆహారం, నీరు, వసతి, ఆరోగ్యం వంటి వాటిని తీర్చవలసివుండగా, అయిదు, పదిశాతం ప్రజల అవసరాలను తీర్చడానికి ఉపకరించే టెక్నాలజీని దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వ విధానాలు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయని ఆయన అన్నారు.

సహజ వనరులపై మొన్న సాయంత్రం స్థానిక జూబిలీహాలులో జరిగిన రాష్ట్ర సమావేశంలో ప్రారంభోపన్యాసంచేస్తూ, మన పారిశ్రామికీకరణ ప్రధానంగా దిగుమతి చేసికొన్న టెక్నాలజీపై ఆధారపడి వుందని, ఉక్కు తయారీ నుంచి టూత్ పేస్టు వరకు మనదేశంలో సుమారు అయిదు వేల సంస్థలు విదేశీ సహకారంతో నడుస్తున్నాయని ఆయన తెలిపారు.

ఈ పరిస్థితిలో రాజకీయ వేత్తలపై, అధికారులపై, శాస్త్రజ్ఞులపై, సాంకేతిక నిపుణులపై ఎంతో బాధ్యత వున్నదని శ్రీ హరినారాయణ్ వివరించారు.

సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్న వరదలు, తుపానువల్ల సంభవించే నష్టాలను తగ్గించుకోవడానికి ముందుగా సూచనలివ్వవలసిందని శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

భూ భౌతిక శాస్త్రం, భూగర్భ శాస్త్రంలో విశిష్టంగా కృషిచేసిన 55 సంవత్సరాలు మి చని యువశాస్త్రవేత్తలు డాక్టరు ఇ.వి. రాధాకృష్ణమూర్తి, డాక్టర్ ఎ. త్రివిక్రమరావులకు మంత్రి శ్రీ నరసారెడ్డి తొలుత అవార్డులను బహూకరించారు.

రాష్ట్ర సైన్సు అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. ఎస్. రామదాస్ సమావేశానికి అధ్యక్షత వహించాడు. అకాడమీ గౌరవ కార్యదర్శి డాక్టర్ ఎస్. బాలకృష్ణ స్వాగతం పలికారు, డాక్టర్ కె. వి. రాఘవరావు వందన సమర్పణ చేశారు.

మిసెస్ ఎ.వి.ఎన్. కాలేజిలో అదనంగా రెండు సెక్షన్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 7—అడ్మిషన్ల కోసం పడ్డన అసాధారణ పద్ధతిని ఎదుర్కొనడానికి స్థానిక మిసెస్ ఎ.వి.ఎన్. కళాశాలలో బి.కామ్, ఇంటర్ (జూనియర్) తరగతులలో అదనపు సెక్షన్లను ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్ మంజూరుచేశారు. అదనపు గ్రాంటు లేకుండా ఈ అదనపు సెక్షన్లు డైరెక్టరు మంజూరుచేశారు.

ఇంగ్లీషు మీడియంలో బి.కామ్ సెక్షన్. ఇంగ్లీషు మీడియంలో ఒక ఇంటర్ జూనియర్) సెక్షన్ ఆ కళాశాల ప్రారంభిస్తారు. బి.కామ్ సెక్షన్‌లో 90 మందిని, ఇంటర్ మీడియెట్ సెక్షన్‌లో 100 మందిని వచ్చే 12వ తేదీవరకు చేర్చుకొంటారు. ఆ రెండు సెక్షన్లు వచ్చే 18వ తేదీనుంచి పని చేయడం ప్రారంభిస్తాయని. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏన్. విశ్వనాథం ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలియజేశారు.

త్వరలో బందరు రేవుకు పది వాణిజ్య నౌకల ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— మూడు వందల టన్నుల శక్తికలిగిన పది నౌకలను త్వరలో ప్రవేశపెట్టడంలో మచిలీపట్నం నౌకా వాణిజ్యం విషయంలో తిరిగి తన పూర్వ వైభవాన్ని సంపాదించుకోవచ్చు.

కృష్ణా జిల్లా హెడ్ క్వార్టర్స్ అయి వుండి, శిథిలమౌతున్న భవనాలతో నిద్రపోతున్నట్టుగా కనిపించే మచిలీపట్నం, మూడు నెలలలోగానే 200 హార్స్‌పవర్ ఇంజన్లు కలిగిన పది నౌకలను ప్రవేశపెట్టడంతో ప్రధానమైన రేవు పట్టణంగా మ్యాపులో కనిపిస్తుంది.

20 మంది సిబ్బంది వుండే ఈ నౌకలు బియ్యం, సిమెంటు, ఎరువులు, బొగ్గు, పప్పు ధాన్యాలు, ఇతర వస్తువులను దూర ప్రాచ్య, మధ్య ప్రాచ్య దేశాలకు తీసుకవెడతాయి. విశాఖపట్నంనుంచి మచిలీపట్నంకు, మద్రాసుకు ఎరువులను తీసుకవచ్చే ఈ నౌకలు కోస్తా నౌకాదళంగా పని చేస్తాయి.

పూర్వం రంగూన్, మచిలీపట్నం మధ్య వాణిజ్యానికి ఉపయోగించిన నౌకలను నిర్మించిన వారి వారసులు, నిపుణులు అయినవారు ఈ నౌకలను ప్రస్తుతం మచిలీపట్నంలో నిర్మిస్తున్నారు. ఆరులక్షల ఋణసహాయంతో కేంద్రపథకం కింద ఈ నౌకలను తయారుచేస్తున్నారు. ఒక్కొక్క నౌక నిర్మాణానికి మొత్తం సుమారు 10-5 లక్షలు ఖర్చవుతుంది. ప్రయివేటు వ్యాపారస్తులకోసం ఈ నౌకలను నిర్మిస్తున్నారు.

శాసనసభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు, శ్రీ జి. వి. గున్నయ్య పై విషయాలను తెలియజేశారు. వాతావరణం అనుకూలంగా వుండే ఈ నౌక మచిలీపట్నంనుంచిమద్రాసుకు ఏడు, ఎనిమిది గంటలకు చేరుతుందని, రైల్వేలకంటె తక్కువ ఖర్చుతో సరుకులను రవాణా చేస్తుందని వారు చెప్పారు.

ఈ రకం నౌకలను నిర్మించుకోవడానికి అనేకమంది ముందుకు వస్తున్నారని పేర్కొంటూ, ఈ నౌకల నిర్మాణానికిగాను వరపతి సౌకర్యాలను కల్పించడానికి ముందుకు రావలసిందని బ్యాంకులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తిచేశారు. రెండు లక్షల మేరకు ఋణసౌకర్యం కల్పించవలసిందని, దానివల్ల నౌకా నిర్మాణం చేపట్టనున్నవారి ఆర్థికభారం కొంతతగ్గుతుందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

రేవు వద్ద గిడ్డంగుల నిర్మాణం వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించవలసిందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బెంగుళూరు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ రాజీనామా

బెంగుళూరు, ఆగస్టు 7— బెంగుళూరు యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. నరసింహయ్య తన పదవికి రాజీనామాను నిన్న రాష్ట్రగవర్నరు శ్రీగోవింద నారాయణ్‌కు అందజేశారు.

తన రాజీనామాను వెంటనే ఆమోదించవలసిందిగా ఆయన గవర్నర్‌ను కోరారు.

1972 డిసెంబర్‌లో ఆ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా డాక్టర్ నరసింహయ్య నియమితులైనారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల శిబిరం

విజయవాడ, ఆగస్టు 7— రాష్ట్రంలోని సెకండరీ పాఠశాలలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు ఏర్పాటుచేసిన వాలీబాల్ పునశ్చరణ తరగతులు ఇటీవల ముగిశాయి. ఆరుజిల్లాల నుంచి 19 మంది టీచర్లు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

ముగింపు సమావేశానికి శ్రీ బి. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. హరి నాథబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కృష్ణాజిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ ఎం. సీహెచ్. పున్నయ్య చౌదరి స్వాగతం పలికారు.

వర్షాభావం వల్ల వరంగల్ జిల్లాలో పంటలకు దెబ్బ

తక్షణ సహాయ చర్యలకై రాష్ట్రానికి శ్రీ యతిరాజారావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7— వరంగల్ జిల్లాలో, ప్రత్యేకంగా జనగాం, మహబూబాబాద్ తాలూకాలలో వర్షాలు లేనికారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని శాసన సభ్యులు, రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజారావు ఒక ప్రకటనలో తెలిపారు

ఈ ఖరీఫ్ సీజన్‌లో వేసిన మెట్ట పంటలు పూర్తిగా ఎండిపోయాయని, ఇరిగేషన్ చెరువులలో నీరు లేని కారణంగా మాగాణి భూములలో 95 శాతం దెబ్బతిన్నదని ఆయన తెలిపారు.

ఋణాల వసూళ్ళను వాయిదా వేయవలసిందని, స్వల్పకాలిక ఋణాలను మధ్యకాలిక ఋణాలుగా మార్చిడి చేయవలసిందని, దీర్ఘకాలిక ఋణాల వాయిదాల వసూలును వాయిదా వేయవలసిందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంచినీటి బావులను లోతుగా త్రవ్వడానికి నిధులను మంజూరు చేయడం ద్వారా మంచినీటి సౌకర్యాలను కల్పించవలసిన అవశ్యకత కలదని ఆయన నొక్కి చెప్పారు. అన్ని గ్రామాలలో వెంటనే దుర్భిక్షనివారణ కార్యక్రమాలను చేపట్టవలసిందని కూడా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కర్ణాటక ఆరవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మూడువేల కోట్లు వుండవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ హెర్వాడే వెల్లడించినట్టు బెంగుళూరు వార్త.

ఆకాశవాణి

మంగళవారం, ఆగస్టు 9

విజయవాడ

ఉ॥ 6-55 జిల్లా సమాచార లేఖ. 7-15 లయవిన్యాసం: ఎం. వెంకటేశ్వర్లు: డోలు. 7-45 చిత్రతరంగిణి. 8-30 పాల వర్తి నాగేశ్వరరావు: వయొలిన్. మ॥ 11-30 ప్రాథమిక పాఠశాలలకు. 11-45 ఉన్నత పాఠశాలలకు. 1-00 చిత్రసీమ. 1-20 పాడి-పంట. సా॥ 5-30 వాద్యగోష్ఠి. 7-15 ఇల్లు-వాకిలి. 7-45 ఈనాటి విషయం. 8-00 నాటకం. 8-30 ప్రసంగం. 8-45 జానపద గేయాలు. 9-45 రాగం. తానం, పల్లవి: నేదునూరి కృష్ణమూర్తి: గానం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 సంగీతసుధ. 7-30 ఈపాట నేర్చుకుందాం. 7-45 చిత్రసీమ. 8 30 మండా వసజ: గానం, మ॥ 11-30 ప్రాథమిక పాఠశాలలకు. 11-45 ఉన్నత పాఠశాలలకు. 1-00 చిత్రసీమ. 1-20 పాడి-పంట. సా॥ 5-30 వాద్యగోష్ఠి. 7-15 ఇల్లు-వాకిలి. 7-45 ఈనాటి విషయం. 8-00 నాటకం. 8-30 ప్రసంగం. 8-45 జానపద గేయాలు. 9-45 రాగం. తానం, పల్లవి: నేదునూరి కృష్ణమూర్తి: గానం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-05 శాస్త్రీయ సంగీత్. మ॥ 1-45 వాద్య సంగీత్. 2-00 ఫిల్మిగానే. సా॥ 8-25 వాద్య సంగీత్. 8-35 సుగమ్ సంగీత్. 9-00 శాస్త్రీయ సంగీత్.

యువవాణి: ఉ॥ 7-10 కర్ణాటక సంగీతం. 7-55 రేడియో కళాశాల రాజ్యాంగ సవరణలు—పార్లమెంటు పాత్ర: ప్రసంగం. సా॥ 6-15 హిందూస్తానీ సంగీతం: శకుంతలా దేశ్‌పాండె: సితార్. 7-05 రంగుల తెర: చిత్రసీమ. కొత్త వెలుగు.

విశాఖపట్టణం

ఉ॥ 7-15 ఆరాధన. 7-45 చిత్రతరంగిణి. మ॥ 12-00 మధుమంజరి. 1-10 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి: గానం, సా॥ 5-30 వాద్యగోష్ఠి. 5-50 సినిమా పాటలు. 8-00 రైతులకు సూచనలు. సినిమా పాట. మాఫీజొన్న విత్తనం మార్చిడి కార్యక్రమం సీహెచ్. శంకరంతో పరిచయం. 8-00 నాటకం. 8-30 స్వరమాలిక. 9-45 రాగం. తానం, పల్లవి.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు. 7-15 చిత్రాంజలి. 7-30 ఈ పాట నేర్చుకుందాం. మ॥ 1-00 మధురస్మృతి. సా॥ 5-30 రాగ రంజని. 8-00 నాటకం. 9-45 రాగం. తానం. పల్లవి: నేదునూరి కృష్ణమూర్తి: గానం. ఎ. రామస్వామి: వయొలిన్. డి. రామమోహనరావు: మృదంగం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు

కృష్ణా. గోదావరి డెల్టా డ్రెయినేజ్ స్కీము

టెండరు నోటీసు నెం. 13/77-78

Letter No. DB/D6/F.WW/39/4120M Dt. 30-7-77

దిగువ తెలియపర్చబడిన పనికి సీలువేసిన టెండర్లు క్లాసు I మరియు II రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుంచి 8-9-77 తేదీ సా॥ గం. 3-00ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే వారి కార్యాలయమువద్ద తీసుకొనబడును. తరిగి అదేరోజు సా॥ గం. 4-00లకు ఆసమయమున హాజరుకాగోరు టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తం		టెండరు ఫారం ఖరీదు	టెండరు అమ్మే తేదీ	టెండరు అమ్మే చివరి తేదీ	టెండరు తెరిచే తేదీ
		బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు లేదా చలానా రూపంలో	బ్యాంకు గ్యారంటీ రూపంలో				
1.	పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంతాలూకా దిబ్బ గూడెం గ్రామం సమీపమున పెరికలవాగు వెంబడి టాంకు ఏర్పాటు చేయుట.	రు. 11.550/-	రు. 7.700/-	రు. 5/-	8-8-77	22-8-77	62-55

1. సీలువేసిన కవర్లలో టెండర్లుపెట్టి కవరుపై టెండరుదారుని పేరు మరియు పని పేరు వివరముగా వ్రాసి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా వారి చిరునామాకు పంపాలి.
2. టెండరు షెడ్యూళ్ళ కరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 30-8-77.
3. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు డ్రెజరీలో "882 P. W. Remittances P. W. III Other remittances అనే హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోదావరి స్పెషల్ డివిజన్, ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా వారిపేర చెల్లించి ఆ చలాను టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకునే దరఖాస్తుకు జతపర్చాలి. I లేదా II తరగతి కంట్రాక్టరుగా రిజిష్టరు అయినట్టు రూపు దాఖలా పత్రము టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే దరఖాస్తుతో తప్పక దాఖలుపరచాలి.
4. టెండరు షెడ్యూళ్ళు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయము నుండి ది. 1—9—77 నుండి 9—9—77 వరకు స్వయంగా పొందవచ్చును.
5. ఏ కారణములు చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషను సర్కిల్, ఏలూరు వారు రిజర్వు చేసికొనియున్నారు.

[సం] ఎన్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కార్యాలయము.

శ్రీ రాణీ వత్సవాయి బుచ్చి సీతాయమ్మవారి ధర్మసత్రం

పెద్దాపురం, తూ॥ గో॥ జిల్లా

RC. No. 243/76 / Dt. 5-8-77

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకై రిజిష్టరైన కాంట్రాక్

బోన్ని

* ఫీడర్లు * నిప్పెల్సు * సూదర్స్

పాపను సంతోషంగా వుంచేందుకు పరిశుభ్రంగా తయారుచేయబడినది.

BONNY PRODUCTS

FACTORY: 12-E, INDUSTRIAL AREA, BAHADURGARH (HARYANA) PHONE: 378

HEAD OFFICE: 5602, GANDHI MARKET, SADAR BAZAR, DELHI-110006. PHONE: 515757

ఆగస్టు 12 ఉదయం ఆటతో విడుదల!

ధర్మేంద్ర హేమమాలిని షబానాఆజ్మీ మనోజ్‌కుమార్ నటించిన కవిచేశ్వర ఫిలింస్

ఖేల్ కిలాడీ కా

నిర్మాత: అర్జున్ హింగోరాని

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

ప్రొడక్షన్ మేనేజర్ నవరాంగ్

ఫోటోలు: నవరాంగ్ కలర్స్

ఇండో-పాక్ క్రికెట్ టెస్ట్స్ పోటీలు ఇప్పట్లో అసాధ్యం

—శ్రీ ఘులాం అహ్మద్ స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 7— ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య 1980లో టెస్ట్ సిరీస్‌లను ప్రారంభించే అవకాశాలు లేవని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ గులాం అహ్మద్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

బోర్డు కార్యక్రమాన్ని గురించి ఆయన వివరిస్తూ, భారత జట్టు ఈ సంవత్సరం ఆస్ట్రేలియాలో పర్యటిస్తుందని, 1978 లో వెస్టిండీస్ జట్టు మన దేశంలో పర్యటిస్తుందని, 1979 లో ఆస్ట్రేలియా జట్టు మన దేశం వస్తుందని, 1980లో మన జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తుందని చెప్పారు.

ఆస్ట్రేలియాలో భారత క్రికెట్ జట్టు పర్యటన దాదాపు నూరు రోజులుంటుందనీ, అయిదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుందనీ ఆయన చెప్పారు.

215 పరుగులకు లాన్స్‌షైర్ జట్టు ఆలౌట్

మాంచెస్టర్, ఆగస్టు 7—ఆస్ట్రేలియా-లాన్స్ షైర్ జట్ల మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమయిన మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో ఆట ముగిసేసమయానికి ఆస్ట్రేలియా జట్టు ఏకెట్ నష్టపోకుండా అయిదు పరుగులు చేసింది. వెలుతురు సరిగా లేనందువల్ల ఆటను ఒక గంట ముందుగానే నిలిపివేశారు.

అంతకుముందు తేనీటివిరామ సమయానికి లాన్స్‌షైర్ జట్టు 215 పరుగులుచేసి ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా జట్టులో థామ్సన్ మెలోన్, డిమాన్ చెరి మూడు వికెట్లు తీసుకున్నారు.

అఖిలభారత స్వాతంత్ర్య దినోత్సవ ఫుట్‌బాల్ పోటీలు

నౌగాంగ్, ఆగస్టు 7— ఇక్కడ జరుగుతున్న అఖిలభారత స్వాతంత్ర్య దినోత్సవ ఫుట్‌బాల్ పోటీలలో నిన్న భారత వైమానిక దళం జట్టు ఇంఫాల్‌కు చెందిన యంగ్ ఫిజిక్ యూనియన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

గుండ్లకుంటలో కబడ్డీ పోటీలు

గుండ్లకుంట, ఆగస్టు 7— ఆగస్టు 15 తేదీ నుంచి ఇక్కడ కబడ్డీ పోటీలు జరుగును. ఈ నెల 12 వ తేదీ లోపుగా 15 రూపాయలు రుసుముతో ధరఖాస్తులు శ్రీపి. రామసుబ్బారెడ్డి, సర్పంచ్ గుండ్లకుంట, జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లాకు పంపాలి.

కృష్ణాజిల్లా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కృష్ణాజిల్లా తృతీయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు, అంతర్ జిల్లా పోటీలకు జట్టు ఎన్నిక ఈ నెల 13 నుంచి 15 వరకు ఇక్కడి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతుంది. ఎంట్రీలు అందడానికి చివరి తేదీ ఆగస్టు ఎనిమిది. వివరాలకు శ్రీ నిహెచ్. రామలింగేశ్వరరావు, కార్యదర్శి కృష్ణాజిల్లా షటిల్ బ్యాడ్మింటన్ సంఘం, రైల్వే ఇన్‌స్టిట్యూట్ విజయవాడ అనే చిరునామాకు వ్రాయవచ్చు.

బాస్కెట్ బాల్ టీమ్ సెలక్షన్లు

నూజివీడు, ఆగస్టు 7—కృష్ణాజిల్లా స్త్రీల బాస్కెట్ బాల్ టీమ్ ఎన్నికకు సెలెక్షన్లు ఈ నెల 14 వ తేదీన స్థానిక డి. ఎ. ఆర్. కళాశాల ఆవరణలో జరుగుతాయి.

ఈ సెలెక్షన్లలో ఎన్నికైన టీమ్ సెప్టెంబరు 10, 11 తేదీలలో ఏలూరులో జరిగే రాష్ట్ర స్త్రీల టోర్నమెంట్లలోపాల్గొంటుంది.

ఈ సెలక్షన్లలో పాల్గొనదలచిన అభ్యర్థులు కార్యదర్శి, కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారిని సంప్రతించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

నాగార్జున విశ్వవిద్యాలయం

పోస్టు గ్రాడ్యుయేట్ విద్యలు

ఆర్టులతగిల అభ్యర్థులు ఎమ్.ఏ లెక్కలు, ఎకనామిక్స్, హిస్టరీ, ఇంగ్లీషు మరియు తెలుగు సబ్జెక్టులకు మరియు ఎమ్.కాం పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీల కొరకు నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రయివేటుగా హాజరు కావచ్చును.

ఆలస్యరుసుం లేకుండా దరఖాస్తులు తీసుకొనబడు ఆఖరు తేదీ 31-8-1977. ఇతర వివరములు మరియు దరఖాస్తు ఫారం కొరకు స్వంత చిరునామా ఉన్న స్టాంపులు అంటించబడిన కవరులో రు.1/-విలువకు "ది రిజిస్ట్రార్, నాగార్జున యూనివర్శిటీ, నాగార్జున నగర్ 522 510" వారి పేర ఉన్న క్రాసుచేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్ పంపాలి.

రిజిస్ట్రార్.

NU9. Exemp. 77, Dt. 29-7-77

ఆడవాళ్లు ఏదివుందో అది లేదంటారు, డబ్బాయించి తీసికొంటే లబోదిబోమంటారు!

ఆగస్టు 13 విడుదల! ఉదయం ఆటతో

చేగొండి హరిబాబు సమర్పణలో గోకుల్లా ఇంటర్నేషనల్ చిత్రం

చిలకమ్మ చెప్పింది

LAKSHMIPUBLS

దర్శకత్వం: ఈరంకి శర్మ పర్యవేక్షణ: కె. బాలచందర్ నిర్మాత: చలపాలి గోపు

లక్ష్మీఫిలింస్

పాలవంచ గ్రామ పంచాయతి, ఖమ్మం జిల్లా

టెండరు నోటీసు

ఆర్. సి. నెం 11/77 తేదీ 2-8-1977.

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పాలవంచ గ్రామంచాయతి ఏరియాలో ఈ దిగువ తెలిపినపనులు చేయుటకును, సామానులు సరఫరా చేయుటకును సీలువేసిన టెండర్లు రిజిస్టరుకంట్రాక్టర్ల నుండి, ఫారములనుండి ది. 18-8-1977 సా గం 3-00ల వరకు తీసుకొనబడును.

వచ్చిన టెండర్లు అదేరోజు సా॥గం॥3-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు 13 రు 10-40లు చొప్పున చెల్లించి, ది. 15-8-77నుండి 16-8-77 వరకు పొందవచ్చును.

వ. నెం.	పనిపేరు వస్తువుపేరు	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన ధరావతు
1.	పాతపాలవంచ గ్రామములో గ్రంధాలయ భవన నిర్మాణం	19,000/-	475/-
2.	పాతపాలవంచ గ్రామములో గ్రంధాలయ భవనమునకు ప్రహరీగోడ నిర్మాణం	9000/-	225/-
3.	భూక్యానాయక తండా నుండి కరకవాస వరకు రోడ్డు వేయుట	15,000/-	375/-
4.	చేతి స్ప్రేయర్లు సరఫరా చేయుట	—	100/-

ఎన్. అప్పిరెడ్డి,
కార్యనిర్వహణాధికారి
పాలవంచ గ్రామ పంచాయతి.

ఆంధ్ర మరియు మద్రాసులకు పిలుపు

మీ జబ్బుల కన్నింటికి కవిరాజ్ పండిట్

దుర్గాదత్తశర్మ

వైద్యావచస్పతిని

ఈ దిగువ చోట్లలో సంప్రతించండి.

విశాఖపట్నం: 8 ఆగస్టు (ఉ॥ 7-30 గంటల నుంచి మ॥ 1-00 వరకు మరియు సా॥ 4-00 గంటల నుంచి 7-30 గంటల వరకు), 9 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి మ॥ 1-00 గంటల వరకు) హోటల్ ఓటీ, డాబాగార్డెన్స్, ఫోన్ : 2498

రాజమండ్రి : 10 ఆగస్టు (సా॥ 4-00 నుంచి రా॥ 7-30 గంటవరకు) 11 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 వరకు హోటల్ అప్సర, ఫోన్:827

భీమవరం : ఆగస్టు 12 (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటల వరకు) శంకర్‌కేఫ్, తాలూకా ఆఫీసు రోడ్డు, ఫోన్ : 418

మచిలీపట్నం: 13 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 6-00 గంటల వరకు) ఇంద్రభవన్ హోటల్, ఫోన్ : 316.

విజయవాడ: 14 & 15 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి మ॥ 1-00 వరకు మరియు సా॥ 4-00 నుంచి రా॥ 7-30 గంటల వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ : 73286.

తెనాలి : 16 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటల వరకు) రత్నం లాడ్జింగ్, గాంధీ చౌక్ వద్ద ఫోన్ : 286

గుంటూరు : 17 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 6-00 గంటల వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్ : 181

ఒంగోలు: 18 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటల వరకు హోటల్ అభిలాష్ జి. టి. రోడ్డు.

నెల్లూరు : 19 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటల వరకు) శ్రీకోమలాలాడ్జి జొన్నలగడ్డవారి వీధి ట్రంకురోడ్డు, ఫోన్: 376.

తిరుపతి : 20 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 4-00 గంటల వరకు బాలాజీ లాడ్జి, ఫోన్: 303.

మదనపల్లి : 21 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటల వరకు జ్యోతిలాడ్జి సి. టి. ఎం. రోడ్డు

అనంతపూర్ : 22 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గంటలవరకు) హోటల్ అన్నపూర్ణ లాడ్జి వైశ్యహాస్టల్ రోడ్డు ఫోన్ : 2131.

కర్నూలు : 23 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 6-00 గంటల వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఫోన్ : 220.

నంద్యాల : 24 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 4-00 గంటల వరకు హోటల్ శోభా, ఫోన్ 210.

కడప : 25 ఆగస్టు (ఉ 7-30 నుంచి సా॥ 4-00 గంటల వరకు) హోటల్ ప్రతాప్ రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్ : 711.

చిత్తూరు : 26 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి సా॥ 4-00 గంటల వరకు) ఎం ఎస్. ఆర్. లాడ్జి హైరోడ్డు, ఫోన్ : 492.

మద్రాసు : 27 ఆగస్టు (ఉ॥ 7-30 నుంచి మ॥ 1-00 గంటల వరకు మరియు సా॥ 4-00 నుంచి రా॥ 7-30 గంటలవరకు) 28 ఆగస్టు ఉ॥ 7-30 గంటల నుంచి మ॥ 1-00 గంటల వరకు ఉడ్‌లాండ్స్ హోటల్, ఎల్డర్స్ ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.

క్షణం కూడా ఆలస్యం కారుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమములను గుర్తించుకొని దిగువ జబ్బులకు వారి గొప్ప వైద్య సలహా పొందండి — గుండె జబ్బులు, జీర్ణాశయ వ్యాధులు, మతిభ్రమ, అతిమూత్రం, భగందరము, మూలశంక, నరముల బలహీనత, విష రక్తములు, మూర్ఛ, శ్వేత, కుష్ఠు, ఉబ్బసము, నడుము నొప్పులు ఇంకా అనేక దీర్ఘమైన మొండి రోగములు.

KALPA PHARMACY
NAVRATNA CHOWK
JULLUNDUR CITY. Pb.
PHONE: 2401 • GRAMS: KALPAPHAR

KP-NP-12 E.

రఘు సేవింగ్స్

RAGHU SAVINGS PVT. LTD. (H.O.) BAPATLA

H. O. & REGD. OFFICE:
BAPATLA - 522101

భవానీగ్రూపును ప్రజలసహకారంలో, అభిజ్ఞుల అండదండలతో మేధావంతుల సలహాలతో అందిగ్విజయముగా రక్షువకాలములో మొదటిగ్రూపును పూర్తిచేశాము.

దేశ ఆర్థిక వాణిజ్యాభివృద్ధికి ప్రగతికి చేయూతనిస్తూ, ఆర్థికముగా, వెనుకబడినవారికి సన్నకారు రైతులకు ఋణములు మంజూరుచేస్తూ నిరుద్యోగులయిన యువకులకు గ్రామవాణిజ్యాభివృద్ధికి ప్రగతికి సహాయము చేస్తూ ఎంతోమంది నిరుద్యోగులను పోషిస్తూ, ఒక విశిష్ట పద్ధతిలో నడుస్తున్న సంస్థ రఘు సేవింగ్స్.

రఘు సేవింగ్స్ మొదటి డ్రా 1-8-77న శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారి అధ్యక్షతన మరియు శ్రీ జాగర్లమూడి కృష్ణమూర్తి బాబుగారు, శ్రీ కొత్త సత్యనారాయణగారు శ్రీ వాలి గురవారెడ్డిగారు, శ్రీ గోరంట్ల వీరయ్యగారు, శ్రీ కొల్లా శీతారామయ్యగారు, శ్రీ అమరనేని వెంకటాద్రిగారు తదితర పెద్దల సమక్షమున బాపట్ల టౌన్‌హాల్ ఆవరణలో జరిగిన భవాని గ్రూపు మొదటి డ్రా బహుమతుల వివరములు.

మొదటి బహుమతి రు. 1000 లు పొందినవారు



Pass Book No. 3777

నేను ప్రకాశం జిల్లా, గొల్లపాలెం వాస్తవ్యుడను. రఘు సేవింగ్స్ Agent నా వద్దకు వచ్చినప్పుడు ముందుగా కంటెంట్ సంతయించాను. తరువాత దానిలోని మంచి చెడ్డలన్నీ తెలుసుకొని ఏ విధముగానయినను లాభదాయకమేనని రఘు సేవింగ్స్ గ్రూపులలోని భవాని గ్రూపులో మెంబరుగా చేరాను. వ్యవసాయము చేసికొనుటకు డబ్బు ఇబ్బందిగాయున్న పరిస్థితులలో రూ 1000/-లు బహుమతి నా పాలిట వరమైనది. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారికి, రఘు సేవింగ్స్‌వారికి నా కృతజ్ఞతలు.

ఇట్లు
వెనిగళ్ళ సత్యనారాయణ,
గొల్లపాలెం.

శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారు డ్రా తీయుచున్న దృశ్యము

రెండవ బహుమతి రు. 200/- లు
కె. శేషయ్య, మార్కాపురం. P. B. No. 3723.

మూడవ బహుమతులు రు. 100/- లు
అమిరినేని లక్ష్మీభవాని, ఉప్పుగుండూరు. P. B. No 1946
ఎన్. శంకరయ్య, పెదపాలెం. P. B. No. 5804.

కన్సోలేషన్ బహుమతులు

5861	2 : 59	ఈ నెంబర్లకు రు. 50/- లు బహుమతులు వచ్చినవి.
2780		
133	152	ఈ మూడు చివరి అంకెలుగల ప్రతి పాస్ బుర్కులు రు. 20/- లు బహుమతులు గెలుపొందినవి.
283	254	
354		

64 — ఈ రెండు అంకెలు చివరిగాగల ప్రతి పాస్‌బుర్కు రు. 10/- లు బహుమతిని గెలుపొందినవి.

మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

రఘు సేవింగ్స్ మేనేజింగ్ డైరెక్టరుగా మాట్లాడుతూ అన్నదమ్ముల్లా ఉత్తమమైన ప్రమాణాలలో నిర్మింపబడిన మా పథకాలలో మొదటి పథకమును పూర్తిగా ఆదరించారు. మా రెండవ పథకమయిన "అన్నపూర్ణ" గ్రూపును కూడా అదే విధమయిన సహకారమును అందించగలరని ఆశించుచున్నాము.

మా సంస్థలో పనిచేసిన ఏజెంట్లు, డెవలప్‌మెంటు ఆఫీసర్లు, బ్రాంచి మేనేజర్లు, పురప్రముఖులు, పెద్దలు అందరూ విచ్చేసి సభను జయప్రదంచేసినందుకు పత్రికా ముఖముగా అందరికి కృతజ్ఞతలు తెల్పుచుంటున్నాము.

ఇట్లు
మీకు అతిచేరువలోనున్న ప్రాంతీయ హెడ్ ఆఫీసు సంస్థ
రఘు సేవింగ్స్
బాపట్ల

APSRTC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు నెం. 4/CE/77-78

ది. 30-7-77

దిగువ సూచించబడిన పనులు లంప్‌సమ్/K2 గుత్తపద్ధతిపై నిర్వహించుటకు ఆర్.టి.సి.లో నమోదుకాబడిన గుత్తాదారుల నుండి విడివిడి సీల్డు టెండర్లు ఎ.పి.యస్. ఆర్.టి.సి.కు చెందిన ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే వారి కార్యాలయముల వద్ద దిగువ తెల్పిన తేదీలలో గం. 14-00 ల వరకు తీసుకొనబడును. పి.డబ్ల్యు.డి. (ఆర్. అండ్ బి.). రైల్వేలు. మునిసిపాలిటీలు మొదలగువాటికి చెందిన గుత్తదార్లు కార్పొరేషన్‌లో రిజిష్టరు కాబడే షరతుపై టెండరు చేయవచ్చును. తీసుకోబడిన టెండర్లు అదేరోజు గం. 14-30 లకు తెరువబడును. టెండరుదారు లేదా వారి అధికార ప్రతినిధి హాజరగుటకు అనుమతించబడును.

క్రమ నెంబరు	పని పేరు	సుమారు విలువ (లక్షలలో)	ధరావత్తు మొత్తం: టెండరుదారు గీ.టి.గీ. 1½%	ధరావత్తు మొత్తం: ఒప్పందం సమయాన 1%	పనిచేయు కాలం	టెండరు డాక్యుమెంట్ల వెల	టెండరు తీసుకొనే తేదీ	కాంట్రాక్టు తరహా
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
		రు.	రు.	రు.		రు.		
1.	గుంటూరుజిల్లా చిలకలూరిపేట వద్ద బస్‌స్టేషన్ కాంప్లెక్సు నిర్మాణం (3 వ విలువు)	5.00	7500/-	5000/-	తొమ్మిది నెలలు	105.00	31-8-77	యల్.యస్.
2.	గుంటూరువద్ద బస్‌స్టాండులో క్యాంటీను నిర్మాణం	1.75	2625/-	1750/-	తొమ్మిది నెలలు	105-00	31-8-77	యల్.యస్.
3.	గుంటూరు వద్ద బస్ స్టేషన్‌పై రెండవ అంతస్తు (4వ విలువు)	2.50	3750/-	2500/-	ఆరు నెలలు	105-00	31-8-77	యల్.యస్.
4.	పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వద్ద బస్ స్టేషన్‌పై మొదటి అంతస్తులో వంటక మరియు విశ్రాంతి గదుల నిర్మాణం.	0 80	1200/-	800/-	నాలుగు నెలలు	52-50	16-8-77	యల్.యస్.
5.	గుంటూరుజిల్లా చిలకలూరిపేటవద్ద బస్‌డిపో నిర్మాణం	8.00	12000/-	8000/-	పది నెలలు	150-00	30-9-77	యల్. యస్.
6.	గుంటూరు జిల్లా తూళ్ళూరు వద్ద బస్ స్టేషన్ నిర్మాణం	2.00	3000/-	2000/-	ఆరు నెలలు	105-00	30-9-77	యల్. యస్.
7.	కృష్ణాజిల్లా చల్లపల్లి వద్ద బస్‌స్టేషన్ నిర్మాణం	1.75	2625/-	1750/-	ఆరు నెలలు	105-00	30-9-77	యల్. యస్.
8.	తూర్పుగోదావరిజిల్లా రాజోలు వద్ద బస్‌స్టేషన్ నిర్మాణం	4.00	6000/-	4000/-	ఎనిమిది నెలలు	105-00	30-9-77	యల్.యస్.
9.	తూర్పు గోదావరిజిల్లా రావులపాలెం వద్ద బస్ స్టేషన్ నిర్మాణం	1-50	2250	1500	ఆరు నెలలు	105-00	30-9-77	యల్. యస్.
10.	విశాఖపట్నం జిల్లా యలమంచలివద్ద బస్ స్టేషన్ నిర్మాణం	5-50	8250	5500	ఆరు నెలలు	150-00	30-9-77	యల్. యస్.
11.	విశాఖపట్నం బస్ స్టేషన్ కాంప్లెక్సువద్ద 1 నెం. మేనేజరు గృహముల నిర్మాణం.	0-28	420	280	అయిదు నెలలు	52-50	30-9-77	యల్. యస్.
12.	విశాఖపట్నం బస్ స్టేషన్ కాంప్లెక్సు వద్ద 3 నెంబర్లు కంట్రోలర్ల గృహములు నిర్మాణం.	0.84	1260/-	840/-	ఆరు నెలలు	52-50	30-9-77	యల్.యస్.
13.	విశాఖపట్నం బస్ స్టేషన్ కాంప్లెక్సువద్ద 6నెంబర్లసిబ్బంది గృహములు నిర్మాణం.	0.54	810/-	540-	ఆరు నెలలు	52-50	30-9-77	యల్.యస్.

గమనిక : ఐటమ్ నెం. 1 నుండి 7 వరకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. విజయవాడ వారిచే మరియు 8 నుండి 13 అయిటమ్‌ల వరకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్నం వారిచే తీసుకొనబడును.

1. టెండరు డాక్యుమెంట్ల సరఫరాకు వారి అభ్యర్థనతో టెండరు డాక్యుమెంట్ల విలువకు ఏదేని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో చెల్లింపబడునట్లు ఆయా ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర వున్న డిమాండు డ్రాఫ్టులో దిగువ తెల్పిన తేదీలోగా ఆ అధికారికి చేరునట్లుగా పంపాలి. దిగువనీయబడిన నిర్ణీత తేదీ తరువాయి తీసుకోబడిన వారి దరఖాస్తులు తిరస్కరించబడును. టెండరు డాక్యుమెంట్లు స్వయంగా, వారి అధికార ప్రతినిధులద్వారా లేదా పోస్టలు చార్జీల నిమిత్తం అతనంగా రు. 2-50 పై. పంపి పోస్టుద్వారా పొందవచ్చును. పోస్టలు రవాణాలో ఆలస్యం అయినచో టెండరుదారే భాధ్య వహించాలి.
2. 1 లక్ష కంటె ఎక్కువ విలువ గల పనుల కొరకు నిరుద్యోగులైన ఇంజనీరింగు పట్టభద్రులు ధరావత్తునుండి మినహాయింపు కొరకు గుర్తించబడరు.
3. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎపియస్ ఆర్.టి.సి. వారు ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా ఏ కారణము తెలుపకయే తిరస్కరించు హక్కు రిజర్వు చేసికొనియున్నారు.
4. టెండరుదార్లు టెండరుకు ఆదాయం పన్ను క్లియరెన్స్‌సర్టిఫికెట్ జతచేయాలి.
5. ఆయా పనులకు సంబంధించి ప్లానులు దిగువ సంతకం చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వద్ద తనిఖీ నిమిత్తం లభించును.
6. ఐటమ్ 4 కొరకు దరఖాస్తులు తీసుకొనబడు ఆఖరుతేదీ 10-8-77 ఐటమ్‌లు 1 నుండి 3 వరకు 20-8-77 మరియు ఐటమ్‌లు 5 నుండి 13 వరకు 16-9-77 వరకు తీసుకొనబడును.
7. ఐటమ్ 4 కొరకు టెండరు షెడ్యూళ్ళు 11-8-77 నుండి 12-8-77 వరకు జారీ చేయబడును. ఐటమ్‌లు 1 నుండి 3 వరకు 24-8-77 నుండి 26-8-77 వరకు మరియు ఐటమ్‌లు 5 నుండి 13 వరకు 26-9-77 నుండి 28-9-77 వరకు రెండు రోజులు కలుపుకొని జారీ చేయబడును.

స్థలం: హైదరాబాద్.
తేదీ : 29-7-1977.

(సం) ఐ. వి. వేణుగోపాలరావు,
చీఫ్ సివిల్ ఇంజనీర్.

APSRTC/218/77.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao